



# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 03-01-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 111 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అమరావతి నిర్మాణానికి పార్లమెంట్‌లో కీలక ప్రకటన!

- 3324 కోట్లు ప్రపంచ బ్యాంకు సాయంకావాలి
- బ్యాంకు పరిశీలనలోనే రుణ దరఖాస్తు
- కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి అవసరమైన రుణం కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న దరఖాస్తు ప్రపంచ బ్యాంకు పరిశీలనలో ఉందని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ చెప్పారు. రాజధాని నగరం అభివృద్ధి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేందుకు రూ.3.324 కోట్ల రుణం కోరుతూ ఏపీ ప్రభుత్వం దరఖాస్తు పెట్టుకుందన్నారు. రుణం మంజూరు విషయంలో ప్రపంచ బ్యాంకు ప్రారంభించిన అధ్యయనం, మదింపు ప్రాథమిక దశలో ఉందన్నారు. ప్రాజెక్టు మదింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత రుణానికి సంబంధించిన సంప్రదింపులు ప్రారంభమవుతాయని, ఈ సంప్రదింపుల ప్రక్రియ పూర్తయ్యాకనే రుణాన్ని మంజూరు చేస్తుందని ఆయన చెప్పారు. రాజ్యసభలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా జవాబు ఇచ్చారు. కేంద్ర మార్గదర్శకాల ప్రకారం జనరల్ కేటగిరీ రాష్ట్రాలు ప్రపంచ బ్యాంకు వంటి బహుముఖ ఆర్థిక సంస్థల నుంచి పొందే ఆర్థిక సహాయం మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 70 శాతం మించకూడదన్నారు. మిగిలిన 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం తన సొంత వనరుల నుంచే సమకూర్చుకోవలసి ఉంటుందని తెలిపారు. ప్రాజెక్టు ప్రారంభించిన తర్వాత జరిగే ఖర్చును రుణంలో భాగంగా ప్రపంచ బ్యాంకు నియమిత కాలపరిమితి ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తూ వస్తుందని వివరించారు. ప్రపంచ బ్యాంకు రుణం ఇంకా ఆమోదం పొందనందున ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నిధులు, వాటి వినిమయ పత్రాల సమర్పణ ప్రసక్తే లేదని మరో ప్రశ్నకు జైట్లీ సమాధానమిచ్చారు.

*రాజధాని నిర్మాణానికి రూ.1500 కోట్లు ఇచ్చాం*
*ఆర్థిక శాఖ సహాయ మంత్రి పి.రాధాకృష్ణన్*

అమరావతిలో అసెంబ్లీ, రాజ్‌భవన్, హైకోర్టు, సెక్రటేరియట్ తదితర సదుపాయాల నిర్మాణం కోసం గత మూడేళ్ళ కాలంలో తరువాయి 2లో



లైంగిక వేధింపుల నేరంపై

## గజల్ శ్రీనివాస్ అరెస్ట్

- తెలుగు రాష్ట్రాల్లో సంచలనం
- ఆలయవాణి జాకీ కుమారి ఆరోపణ
- ఆడియోలు, వీడియోలే సాక్ష్యాధారాలు

హైదరాబాద్ : యువతిపై లైంగిక వేధింపుల కేసులో ప్రముఖ గజల్ కళాకారుడు కేసిరాజు శ్రీనివాస్ అలియాస్ గజల్ శ్రీనివాస్‌ను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. కొంతకాలంగా శ్రీనివాస్ లైంగికంగా, మానసికంగా తరువాయి 2లో

## విరాట్ విశాఖ వస్తోంది!

రూ. 300 కోట్లతో ప్రణాళిక
500 ఎకరాల స్థలం అవసరం



పరిశీలనలో రుషికొండ.. భీమిలి..
మంగమూరిపేట, మూలకుద్దు..
విశాఖ వేదికైతే బాగుంటుంది
సీఎం సూచన

వార్త 8వ పేజీలో

పేద ప్రజల సంక్షేమానికే

## జన్మభూమి - మా ఊరు

- సంక్రాంతి కానుక విడుదల
- ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్లు
- అర్హులందరికీ రేషన్ కార్డులు
- డ్వాక్రా సంఘాల ద్వారా పెళ్లికానుక
- పేద విద్యార్థులకు ఉన్నత చదువులు
- ఇవీ.. సీఎం వరాలు



ప్రకాశం: ఆర్థిక ఇబ్బందులున్నా రూ. 24వేల కోట్ల రైతు రుణమాఫీ చేశామని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. జిల్లాలోని దర్శి జన్మభూమి కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ... మూడో విడత రుణమాఫీ నిధులను విడుదల చేస్తామన్నారు. పేదలు పండుగ చేసుకోవాలని సంక్రాంతి కానుక ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో దీపం పథకాన్ని ఆర్పేశారని, టీడీపీ అధికారంలోకి వచ్చాక అందరికీ గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నామన్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

ఎన్టీఆర్ భరోసా కింద పెన్షన్లు ఇస్తున్నాం. పిల్లల చదువులకు ఆర్థిక సాయం చేస్తున్నాం. ఉగాది నుంచి పెళ్లికానుక పథకం అమలువుతుంది. పెళ్లికానుక పథకాన్ని డ్వాక్రా సంఘాల ద్వారానే అమలు చేస్తాం. రాబోయే రోజుల్లో లక్ష మంది పేదలకు వివాహాలు జరిపిస్తాం. 57 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నాం. స్కాలర్‌షిప్ డబ్బును నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమచేస్తున్నాం. పేద విద్యార్థులను ఉన్నత చదువులు చదివిస్తాం అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. విదేశీ విద్య కోసం రూ. 10 లక్షల చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు.

## టెక్కీలకు షాక్

### అమెరికా నుండి స్వదేశానికి ఇండియన్లు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న నిర్ణయాల ప్రభావం ఇండియన్లపై తీవ్రంగా కన్పిస్తోంది. వేలాది మంది ఇండియన్లు అమెరికా నుండి తిరిగిరావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. హెచ్ 1 బీ వీసా నిబంధనలు కఠినతరం కావడం, గ్రీన్ కార్డు అప్లికేషన్లు పెండింగ్‌లో ఉండడంతో సుమారు 50 వేల మంది అమెరికాను విడిచి వెళ్ళాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికాలో ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు తరువాయి 2లో


తరువాయి 2లో

## రాజ్యసభ బహుభేషుగ్గా సాగింది



- సభ్యుల సహకారం బాగుంది
- చైర్మన్ వెంకయ్యనాయుడు

న్యూఢిల్లీ: రాజ్యసభకు మంచి రోజులు వచ్చాయేమో !!. ఎటువంటి ఆటంకాలు లేకుండానే మంగళవారం రాజ్యసభలో సమావేశాలు జరిగాయి. జీరో అవర్ తో పాటు క్వశ్చన్ అవర్, ఇతర ఎజెండాలు కూడా అనుకున్నట్టుగానే జరిగాయి. దీంతో రాజ్యసభ చరిత్ర సృష్టించిందని చైర్మన్ వెంకయ్యనాయుడు తెలిపారు. ఆ సమయంలో సభ్యులు హర్షాతిరేకాల మధ్య బల్లలు చరిచారు. సభ్యుల సహకారం బాగుందని, అందుకే సభ తరువాయి 2లో



## దుర్గగుడిలో తాంత్రిక పూజలు జరగలేదు

### ఈవో సూర్యకుమారి .. అంతా అవాస్తవం: బద్రీనాథ్ బాబు

విజయవాడ: దుర్గగుడిలో ఎలాంటి తాంత్రిక పూజలు జరగలేదని ఈవో సూర్యకుమారి స్పష్టం చేశారు. డిసెంబర్ 26వ తేదీ అర్ధరాత్రి సమయంలో దుర్గగుడిలోకి ఓ అజ్ఞాత వ్యక్తి ప్రవేశించి తాంత్రిక పూజలు నిర్వహించినట్లు వస్తున్న ఆరోపణలపై ఆమె స్పందించారు. దుర్గగుడిపై తప్పుడు ప్రచారం చేయడం బాధాకరమన్నారు. ప్రధానార్చకుడు అంతరాల యాన్ని శుభ్రం చేసుకునేందుకు ఓ వ్యక్తిని సహాయకునిగా తెచ్చుకున్నారని తరువాయి 2లో




## ఏపీ అభివృద్ధి దేశానికే ఆదర్శం




- రాష్ట్రంలో ఆసుపత్రుల నిర్వహణకు పదివేల కోట్లు కేటాయింపు
- ఎన్.టి.ఆర్ వైద్య సేవ క్రింద రూ.70 కోట్లతో కె.జి.హెచ్ భవనం
- 2022 నాటికి అర్హులందరికీ గృహాలు
- 5.70 లక్షల మందికి చంద్రన్న బీమా
- శాసనమండలి సభ్యులు యం.వి.వి.యస్.మూర్తి

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌లో ఆసుపత్రుల నిర్వహణకు పదివేల కోట్లు కేటాయించిందని శాసనమమండలి సభ్యులు (యం.ఎల్.సి) యం.వి.వి.యస్.మూర్తి, పేర్కొన్నారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన 5వ విడత జన్మభూమి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ వైద్య సేవల క్రింద రూ. 70 కోట్లతో కె.జి.హెచ్‌లో ఆధునిక వసతులతో ఏడంతస్తుల భవనాన్ని నిర్మించనున్నట్లు వివరించారు. అదేవిధంగా అర్హులైన పేదలందరికి 2022 నాటికి గృహాలను నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 5.70 లక్షల మందికి చంద్రన్న భీమా కల్పించడం జరిగినట్లు వెల్లడించారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో నూతనంగా 4 లక్షల మందికి పింఛన్ల మంజూరు, అర్హులందరికి రేషన్ కార్డుల మంజూరు, చంద్రన్న భీమా క్రింద చేర్చడం లక్ష్యాలుగా పేర్కొన్నారు.

విశాఖపట్నం దక్షిణనియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ కార్యక్రమానికి అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఆయన తరువాయి 2లో

# భగవంతుని మహిమల గ్రంథం శ్రీమత్ భాగవతం : సులేభావి



కాకినాడ : భగవంతుని మహిమలతోపాటు భగవత్భక్తుల విశేష చరిత్రలను పొందుపరుస్తూ రూపొందించిన శ్రీమత్ భాగవతం ఎంతో ఆధ్యాత్మిక సందేశాన్ని మనకి అందిస్తుందని న్యాయ వేదాంత శిరోమణి ఉత్తరాధిమత సుధాపండితులు సులేభావి నరశింహాచార్ (రాజమండ్రి) అన్నారు. స్థానిక జగన్నాథపురం విష్ణాలయంలో వారంరోజులపాటు నిర్వహించ నున్న శ్రీమత్ భాగవత ప్రవచన కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బడే గోవిందరావు జ్యోతీప్రజ్వలన చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎ. దుర్గాభవానితో కలిసి ఆలయ మర్యాదలతో నరశింహాచార్యులను సత్కరించగా ఆలయ విశిష్టితను ఆలయ ప్రధానార్చకులు కోసూరి వెంకట శోభనాద్రి ఆచార్యుల వివరించారు. అనంతరం భక్తులను ఉద్ధేశించి నరశింహాచార్యులు మాట్లాడుతూ శ్రీమత్ భాగవత గ్రంథంలో సుమారు 18వేల శ్లోకాలు ఉన్నాయని దీనిద్వారా భగవంతునియొక్క అనుగ్రహాన్ని పొందిన భక్తాగ్రేసుల చరిత్రను మనం తెలుసుకోవడానికి వీలుందన్నారు. హిందూ ధర్మంలో అందరిని గౌరవిస్తు అందరి సేవలు భగవంతునికి అర్పించే విధంగా ఉండడం గొప్పతనమని చెప్పారు. భగవంతుని విశేషాలను తెలుసుకోవడం ద్వారా మానవ జీవనంలో క్రమశిక్షణా జీవన విధానం అలవాటు అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో మధ్వసభ అధ్యక్షులు రాచూరి రాఘవేంద్ర స్వామి, కార్యదర్శి కోపెల్ల శేషగిరిరావు, సంయుక్త కార్యదర్శి పరశురామ్, కార్యవర్గ సభ్యులు రాచూరి శేషు, ఉదయగిరి శేషగిరిరావు, మధ్వ యువజన కమిటీ అధ్యక్షులు యాతగిరి మధ్వేష్‌తోపాటు భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సంగిత శ్రీ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం - సర్పంచ్ "గంధం"



ఆలమూరు : మండల కేంద్రం ఆలమూరు లోని చల్లా బాబి ఇంటివద్ద సంగిత శ్రీ విద్యా వైద్య వుమెన్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం సర్పంచ్ గంధం బంగారుబాబు అధ్యక్షతన ఆలమూరు, మండపేట, కపిలేశ్వ రపురం, కడియం మండలాలలోని 80మంది హెచ్.ఐ.వి., ఎయిడ్స్ సోకిన పిల్లలకు న్యూట్రిషన్, భోజనాలు నిర్వహణ జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ బంగారుబాబు మాట్లాడు తూ సంగితశ్రీ సంస్థ, నేచుర్ వాలంటరీ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలను కొనియాడారు. తల్లిదండ్రులు హెచ్.ఐ.వి., ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి పిల్లలు విషయంలో శ్రద్ధ వహించి, భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని వారిని కోరారు. ఈ కార్యక్రమానికి భోజన ఏర్పాట్లు చల్లా బాబి, సరస్వతీ అకాడమీ శ్రీ త్రినేత్ర, నాతి కుమార్‌రాజాలు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో సంగితశ్రీ సంస్థ డైరెక్టర్ జి.ప్రసాదం, కోస్టల్ నెట్‌వర్క్ ఆఫ్ పాజిటివ్ పీపుల్ సంస్థ ప్రతినిధి మేడిశెట్టి సూర్యకుమారి, చల్లా విజయలక్ష్మి, కన్నూరి సూర్యకుమారి, వరిగి శ్యామ్ & విజయ్, చల్లా వీర్రాజు, చల్లా రాంబాబు, గుత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌ను బాగా చూసుకోండి

హైదరాబాద్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను బాగా చూసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన అనుచరులకు సూచించారు. సోమవారం సాయంత్రం ప్రగతి భవన్‌లో కేసీఆర్‌ను జనసేనాని కలిసిన విషయం తెలిసిందే. ఇరువురి మధ్య భేటీ చర్చకు దారి తీసింది. వారి భేటీ ఎంత సేపు జరిగింది? ఏం చర్చించుకున్నారు? అనే చర్చ సాగుతోంది. భేటీ అనంతరం పవన్ మాట్లాడినప్పటికీ, మీడియాలో ఇది జరిగిందని వార్తలు వచ్చినప్పటికీ.. ఈ భేటీకి మాత్రం అధిక ప్రాధాన్యతతో పాటు చర్చ సాగుతోంది. కేసీఆర్ - పవన్ కళ్యాణ్‌ల మధ్య రెండు గంటల పాటు భేటీ జరిగింది. రాజకీయ పార్టీ పని తీరుతో పాటు పలు అంశాలపై జనసేనాని తెలంగాణ సీఎం అభిప్రాయాలను, అనుభవాలను అడిగి తెలుసుకున్నారని తెలుస్తోంది. ఆయన నుంచి పలు సూచనలు కూడా తీసుకున్నారు. డిన్నర్ ఆఫర్ చేసినా నో చెప్పిన పవన్ కళ్యాణ్ ప్రగతి భవన్ వచ్చిన పవన్ కళ్యాణ్‌కు కేసీఆర్ డిన్నర్ ఆఫర్ చేశారు. రాత్రి భోజనం ఇక్కడే చేసి వెళ్లాలని సూచించారు. దానికి పవన్ కళ్యాణ్ సున్నితంగా తిరస్కరించారని తెలుస్తోంది. పవన్ కళ్యాణ్‌ను బాగా చూసుకోండి పవన్ కళ్యాణ్‌ను బాగా చూసుకోవాలని కేసీఆర్ భేటీ సమయంలో అక్కడ ఉన్న తన వారిని, తన అనుచరులకు సూచించారని తెలుస్తోంది. తద్వారా పవన్‌కు కేసీఆర్ కూడా ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలుస్తోంది.

# 65 మంది ఉగ్రవాదుల ఖతం...

కాబూల్: నరహంతక ముఠా ఐస్ఐఎస్‌కి చెందిన 65 మంది ఉగ్రవాదులను ఆఫ్ఘనిస్తాన్ సైన్యం మట్టుబెట్టింది. దేశంలోని తూర్పు ప్రాంతంలో తలదాచుకున్న ఉగ్రవాదులను పక్కా వ్యూహంతో హతమార్చినట్టు ఆఫ్ఘనిస్తాన్ అధికారులు ఇవాళ ప్రకటించారు.

హస్కమీనా జిల్లాలోని గోర్గోర్, వాంగోర ప్రాంతాల్లో వైమానిక దాడులతో పాటు భూతల దాడులు నిర్వహించినట్టు నంగర్‌హర్ గవర్నర్ అతుల్లా ఖోగిని వెల్లడించారు. ఈ దాడుల్లో ఓ పౌరుడు మృతిచెందగా.. మరో 13 మందికి గాయాలయ్యా యన్నారు. కాగా ఈ దాడులపై ఐసిస్ ఇంతవరకు స్పందించ లేదు. కాగా ఇటీవల ఇదే ప్రావిన్స్‌లో అమెరికా దళాలు జరిపిన డ్రోన్ దాడుల్లో 11 మంది ఐఎస్ ఉగ్రవాదులు హతమైన సంగతి తెలిసిందే.

## మత్స్య కారులు ఆధ్వర్యంలో గంగమ్మ ఉత్సవం

భీమునిపట్నం : ఎగువపేట గ్రామాభివృద్ధి సేవాసంఘం ఆధ్వర్యంలో మత్స్యకారులు గంగమ్మ ఉత్సవం ఘనంగా జరిపారు ప్రతీ ఏట జనవరి లో మొదటి మంగళవారం నాడు ఈ ఉత్సవం చెయడం ఆనవాయితీగా జరుగుతున్నదని సునామి హుదూద్ ప్రమాదకరమైన సంఘటనలకు మత్స్య కారులకు ఎటు వంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా మా మత్స్య కారులకు సంపద పెరిగి వెటలకు వెళ్ళిన వారి అందరకి బాగా సంపద పెరగాలని బ్రతుకులు బాగు పడాలని అందరూ పనులకు వెళ్ళకుండా ఈ ఉత్సవం లో పాలుగ్గొని పసుపు కుంకుమల పాలు మిశ్రమంతో కలిసిన నీటిని కలశాలతో బయలు దేరి ఈ ఉత్సవం ను గ్రామ వీధులు లో ఊ రేగింపుగా బయలుదేరి పోల్లమ్మ గుడు వద్ద పూజలు చేసి సముద్రంలో వేసి గంగమ్మకు పూజలు చేసి చల్లగా చూడాలని కోరుకుంటారు.ఈ కార్యక్రమంలో ఎగువపేట గ్రామాభివృద్ధి సేవాసంఘం అద్యక్షులు గంటా నూకరాజు,వాసుపల్లి కొండబాబు,వాసుపల్లి గరగయ్య ,పెద్దలు తదితరులు పాల్గున్నారు

# అర్హులకు రేషను కార్డులు అందిస్తాం

### తహశీల్దారు సిహెచ్ ఉదయ భాస్కర్

రావులపాలెం : మండలంలో 655 రేషను కార్డులకు దరఖాస్తులు రాగా ఇప్పటికే 219 రేషను కార్డులు మంజూరై పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయని తహశీల్దారు సిహెచ్ ఉదయ భాస్కర్ తెలిపారు. ఈ రేషను కార్డులను ఆయా గ్రామాల్లో జరిగే జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పంపిణీ చేస్తామని ఆయన అన్నారు. రావులపాలెంలో 78, వెదిరేశ్వరంలో 14, కొమరాజు లంకలో 9, దేవరపల్లిలో 19, ఈతకోటలో 12, పొడగట్లపల్లిలో 9, ఊబలంకలో 22, లక్ష్మీపోలవరంలో 9, రావులపాడులో 9, గోపాలపురంలో 31, ముమ్మిడివరప్పాడులో 7 మందకి రేషను కార్డులు మంజూరైనట్లు ఆయన తెలిపారు.

# గ్యాస్ లీక్ ఘటనలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



రావులపాలెం : ఇటీవల ఈత కోటలో గ్యాస్ లీక్ అయిన సంఘటనలో తీవ్ర గాయాలపాలై కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండ వెంకటేశ్వరరావు(39) సోమవారం మృతి చెందాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాదచాయలు అల ముకున్నాయి. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు సంతానమైయున్నారు. ఇతనికి లోగడ స్థానిక లిమిటెడ్ కంపెనీలో పర్మినెంట్ ఉద్యోగిగా ఎంపిక అవడంతో కుటుంబం ఆనందంతో ఉండగా తమ కుటుంబానికున్న సమస్యలు సమసిపోతాయనే తరుణంలో కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోయిందని భార్య, పిల్లలు రోదిస్తున్న తీరు గ్రామస్తులను కంట తడిపెట్టించింది. ప్రభుత్వం ఈ కుటుంబాన్ని అన్నివిదాలా ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అధికారులలో జవాబుదారీ తనాన్ని పెంపొందించాలి

పెదపూడి:అధికారుల్లో జవాబుదారీ తనాన్ని పెంపొందిందచడమే లక్ష్యమని అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డి అన్నారు మండలంలోని దుప్పలపూడి తీరరామచంద్రపురం గ్రామంలో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు అంతే కాకుండా పలు అభివృద్ధి కార్యక్రమాలు గురిం చి మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాలతి,తహసీల్దార్ ఆదినారాయణ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా జన్మభూమి-మాఊరు

పిఠాపురం : పట్టణ పరిధిలో మంగళవారం 15,20వ వార్డుల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో తూతూ మంత్రంగా నిర్వహిం చారు. జన్మభూమి అనగానే అన్ని సమస్యలకు పరిష్కారం జరుగుతుందని ప్రజల్లో నానుడి ఉంటుందని నాయకులు, అధికారులు స్పందిం చే వేదిక అనే అర్థం కూడా ఉంది. వీటికి భిన్నం గా అధికారులు, నాయకులు వచ్చామా వెళ్లామ అనే పద్ధతిలో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయే తప్పా ఏ ఒక్క సమస్యకు పరిష్కారం చూపలేదు. ఒక పింఛన్, రేషన్ కార్డు ఇచ్చిన సందర్భంలేదు. ఈ కార్యక్రమం మీద పిఠాపురం పట్టణ సీపీఐ కార్యదర్శి సారా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన వాగ్ధానం మేరకు నియోజక వర్గానికి 2 వేల రేషన్ కార్డులు, వెయ్యికు పైగా పింఛన్లు అని ప్రకటించినా ఒక్కటి కూడా ఇవ్వలేదు. ప్రజలను మోసం చేస్తూ పాలన సాగించడం అన్యాయమని ప్రజలకు మేలు జరిగే పాలన కావాలని రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. అబద్ధపు ప్రకటనలు చేసి ప్రజలను ఇప్పటికీ మోసం చేస్తున్నారని, ఇచ్చిన మాట ప్రకారం సకాలంలో రేషన్ కార్డులు, పింఛన్లు అందేలా చూడాలని, ప్రజా సమస్యలన్ని పరిష్కరించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# దువ్వాడలో బదిర గిరిజన బాలికపై కాంట్రాక్టు డ్రైవర్ అత్యాచారం

### -నిందుతుని అదుపులోనికి తీసుకున్న పోలీసులు

గాజువాక: దువ్వాడ సెజ్‌లో బదిర గిరిజన బాలికపై కాంట్రాక్టు డ్రైవర్ అత్యాచారానికి ఒడిగట్టిన సంఘటన చోటు చేసుకుంది. మొక్కలకు నీరు పోస్తుండగా ఆమెపై అత్యాచారానికి డ్రైవర్ విశ్వనాథం పాల్పడినట్టు సమాచారం. ఈ విషయం సెక్యూరిటీ సిబ్బంది బయటకు రాకుండా కొంత మొత్తానికి బేరం పెట్టుకొని బ్లాక్ మెయిల్‌కు పాల్పడ్డారని ప్రచారం జరగడంతో విషయం తెలుసుకున్న నగర పోలీస్ కమీషనర్ యోగానంద్ ఆదేశాల మేరకు గాజువాక సౌత్ ఎసీపి రామ్మోహన్‌రావు విచారణ చేపట్టారు. మంగళవారం గాజువాక ఏసీపి జె.రామ్మోహన్‌రావు తెలిపిన వివరాలప్రకారం....... 15సం. మైనర్ గిరిజన బదిర బాలిక దువ్వాడలోని ఓ ప్రేవేట్ కంపినీ పనిచేస్తుంది. ఆమె మొక్కలకు నీళ్ళు పోస్తుండగా అక్కడే ఉన్న జయశ్రీ ట్రావెల్స్‌కు చెందిన ప్రవేట్ బస్ డ్రైవర్ విశ్వనాథం బలవంతంగా బస్‌లోనికి తీసుకెళ్ళి వివస్త్రను చేసి బాలికపై అత్యాచారానికి ఒడిగట్టాడు. ఈ విషయాన్ని సోదరునికి బాధితురాలు తెల్పడంతో సోదరుడు దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేసాడు. విషయం తెసుకున్న పోలీసులు నిందుతుని అదుపు లోనికి తీసుకొని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆమెపై లైంగికంగా దాడి చేసినట్లు బావిస్తున్నట్లు ఏసీపి రామ్మోహన్‌రావు తెలిపారు.

## 37 వార్డ్ పరిధిలో జన్మ భూమి మా ఊరు కార్యక్రమం

విశాఖపట్నం : 37 వార్డ్ పరిధిలో గల బాపూజీనగర్ కమ్యూనిటీ హాల్ నందు జన్మ భూమి మా ఊరు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం జి.వ్.ఎం.సి. కమిషనేర్ అద్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో 37 వార్డ్ అధ్యక్షులు గంకల అప్పారావు జన్మ భూమి సభ్యులు, డ్వాక్రా మహిళా సంఘాలు, జి.వ్.ఎం.సి అధికారులు పాల్గొన్నారు. ముందుగా టెలీకాన్ఫెరెన్స్ ద్వారా మన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని టి.వీ ద్వారా చూపించారు. పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పధకాలను వివరించారు .మన రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న మన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడుకి మద్దతు నివ్వాలని కోరారు .

మొదటి పేజీ తరువాయి

# టెక్కీలకు షాక్

చేపట్టిన తర్వాత పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. స్థానికులకే ఉద్యోగావకాశాలను కల్పించేలా చట్టాల్లో మార్పులు తీసుకువచ్చారు. బై అమెరికన్, హైర్ అమెరికన్ కారణంగా వేలాది మంది ఇండియన్ టెక్కీలపై తీవ్ర ప్రభావం కన్పిస్తోంది. హెచ్ 1 బీ వీసా నిబంధనలను కూడ కఠినతరం చేయడంతో కూడ ఈ పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా నుండి 50 వేల మంది వెనక్కి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న నిర్ణయాల కారణంగా అమెరికా నుండి సుమారు 50 వేలకు పైగా మంది ఇండియాకు తిరిగి రావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని నిపుణులు భావిస్తున్నారు. 'బై అమెరికన్, హైర్ అమెరికన్', హెచ్-1బీ వీసాలు కఠినతరం కావడం, గ్రీన్ కార్డు అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్న కారణంగా ఈ పరిస్థితి నెలకొందంటున్నారు నిపుణులు. ఐటీ రంగంపై తీవ్ర ప్రభావం అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా నిర్ణయం తీసుకొంటానని ట్రంప్ ప్రచారం చేశారు. అయితే ఈ వాగ్దానాన్ని ట్రంప్ నెరవేర్చాడు. బై అమెరికన్, హైర్ అమెరికన్ పేరుతో ట్రంప్ తీసుకొన్న నిర్ణయం ప్రధానంగా ఇండియన్ టెక్ కంపెనీలపై చూపుతోంది.దీంతో ఇండియాకు చెందిన టెక్ కంపెనీలు కూడ అనివార్యంగా స్థానికులకే ఉద్యోగావకాశాలు కల్పించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికాలో ఉండాల్సిన పరిస్థితులు లేకపోవడంతో ఐటీ నిపుణులు భారీగా ఇండియాకు తిరిగి రావాల్సిన పరిస్థితులు కూడ లేకపోలేదు. దీంతో ఐటీ రంగంపై ప్రభావం చూపే అవకాశం ఉందంటున్నారు నిపుణులు

# లైంగిక వేధింపుల నేరంపై గజల్ శ్రీనివాస్ అరెస్ట్

వేధిస్తున్నాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుమేరకు చర్యలకు ఉపక్రమించినట్లు పంజాగుట్ట పోలీసులు తెలిపారు.

**ఆమె రేడియో జాకీ :** లైంగిక వేధింపులు ఎదుర్కొన్న బాధితురాలు.. ఆలయవాణి అనే వెబ్ రేడియోలో జాకీగా పనిచేస్తున్నారు. ఈ వెబ్ రేడియో గజల్ శ్రీనివాస్‌దే కావడం గమనార్హం. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు.. ప్రాథమిక దర్యాప్తు జరిపిన వెంటనే శ్రీనివాస్‌ను అరెస్టు చేశారు. ఈ వార్తకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సిఉంది.

**వీడియో ఆధారాలు?:** ఆధ్యాత్మికత, దేశభక్తి, మహిళల భద్రత తదితర అంశాలపై ఎన్నో కళారూపాలు చేసిన గజల్ శ్రీనివాస్ లైంగికవేధింపుల కేసులో అరెస్టు కావడం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. కేసుకు సంబంధించి వీడియోలు, ఆడియోలు వంటి పూర్తి ఆధారాలతోనే బాధితురాలు ఫిర్యాదుచేసినట్లు తెలిసింది.

# అమరావతి నిర్మాణానికి పార్లమెంట్‌లో కీలక ప్రకటన!

రూ.1500 కోట్లను విడుదల చేసినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పి.రాధాకృష్ణన్ వెల్లడించారు. రాజ్యసభలో విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఏపీ విభజన చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా నూతన రాజధాని నగరంలో సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక సహాయం కింద కేంద్రం ఈ నిధులను విడుదల చేసిందన్నారు. రాజ్‌భవన్, అసెంబ్లీ భవనాల నిర్మాణం కోసం 2014-15లో రూ.500 కోట్లు, 2015-16లో నూతన రాజధాని నిర్మాణానికి రూ.350 కోట్లు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.200 కోట్లు, 2016-17లో రూ.450 కోట్లు విడుదల చేసినట్లు వివరించారు. కేంద్రం ఇప్పటివరకు విడుదల చేసిన రూ.1500 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు సమర్పించిందని, ఆయా నిర్మాణాల కోసం రూ.1,583 కోట్లు ఖర్చు చేసినట్లు నీతి అయోగ్‌కు వినిమయ పత్రాలు సమర్పించినట్లు మంత్రి రాధాకృష్ణన్ వెల్లడించారు.

# ఏపీ అభివృద్ది దేశానికే ఆదర్సం



మాట్లాడుతూ ప్రతిరోజు ఒక అంశంపై చర్చ ఉంటుందని జనవరి 2 నుండి 11 వ తేది వరకు జన్మభూమి -మావూరు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. దీపం పథకం క్రింద అందరికీ గ్యాస్, నీరు, గృహాల మంజూరు, పారిశుధ్యానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సోమ-శుక్రవారాలలో ప్రజా దర్బార్ నిర్వహణ ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అందరికి పింఛన్లు క్రింద నియోజకవర్గానికి 2000 పింఛన్లు, 3800 రేషన్ కార్డులు, అందరికి దీపం పథకం క్రింద గ్యాస్ స్టవ్‌లు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేయనున్నట్లు వివరించారు. త్వరలో కిడ్నీ పేషెంట్లకు రూ.2500 పింఛను, కంటి చూపు ఇబ్బంది ఉన్న మత్స్యకారులకు 50 ఏళ్ళకే పింఛన్లు అందజేయడానికి నిర్ణయించారని పేర్కొన్నారు. అదేవిధంగా 2024 వరకు విద్యుత్ ఛార్జీలు పెంచమని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు వెల్లడించారు.

తన నియోజకవర్గంలో వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న 43 మందికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ రూ.27 లక్షల రూపాయలు చెక్కులను అందజేయనున్నట్లు తెలిపారు.

***వికలాంగుల సర్టిఫికేట్ల జారీకి 6వ తేదీన సదరం క్యాంపు :***



వివిధ కారణాల వలన సత్వరం వికలాంగుల ధృవీకరణ పత్రాలు పొందలేనివారికి, జారీలో జాప్యం జరుగుతున్న వారికి అదేరోజు సర్టిఫికేట్స్ జారీ చేయడానికి జనవరి 6వ తేదీన ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో డాక్టర్లతో సదరం క్యాంపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కావున అందరు వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఆరోగ్య శిబిరం, వెటర్నరీ వైద్య శిబిరం, ఆధార్ కార్డు, ఋణాల మంజూరు, జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జివియంసి కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ నగర సమగ్ర అభివృద్ధికి, స్వచ్ఛత, సుందరీకరణలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా రూ.5.60 కోట్లతో రామక్రిష్ణా రైతుబజార్‌ను ఆధునిక రైతుబజార్‌గా రూపొందించనున్నట్లు వివరించారు. శ్రీఇసుకకొండ సత్యనరాయణస్వామి కోవెలకు పూర్ణామార్కెట్ నుండి రూ.7.80 కోట్లతో రహదారి, జగదాంబ కూడలి నుండి పాత పోస్టాఫీసు వరకు రహదారి విస్తరణ పనులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛ విశాఖకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు, ప్రజారోగ్య అధికారులు, సిబ్బంది భాగస్వాములై మూడవ స్థానం సాధించడానికి సహకరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తొలుత ముఖ్య అతిధి శాసనమండలి సభ్యులు ఎమ్.వి.వి.యస్ మూర్తి జ్యోతి ప్రజ్వలనం గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి ముఖ్యమంత్రి జన్మభూమి సందేశం, జన్మభూమి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకొన్నాయి. చివరగా గర్భిణీ స్త్రీలకు సీమంతం, కుట్టు మిషన్ల పంపిణీ నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్, పి.డి. యుసిడి డి.శ్రీనివాసన్ కార్యక్రమ లక్ష్యాలను వివరించారు. కార్యక్రమంలో మూడవ జోనల్ కమిషనర్ వి.చక్రధరరావు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, ఏసిపి సత్యనారాయణ, 25వ వార్డు అధ్యక్షులు దానిన్, 26వ వార్డు అధ్యక్షులు బుచ్చ రామురెడ్డి, కేదారి లక్ష్మి, పిల్లా వరలక్ష్మి, చినరెహమాన్, కొల్లి సింహాచలం, డబ్ల్యు భాస్కరరావు, డి.ఇ.ఓ బి.లక్ష్మినరస, మరియదాస్, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ బహుభేషుగ్గా సాగింది

సజావుగా సాగిందని, అందుకే హౌజ్‌లో ఈ రికార్డును నెలకొల్పామని వెంకయ్య అన్నారు. భవిష్యత్తులోనూ సభ ఇలాగే సాగాలని ఆయన ఆకాంక్షించారు. అయితే గత కొన్ని రోజులుగా వివిధ కారణాల వల్ల సభ సజావుగా సాగలేదు. మంగళవారం సభలో మొత్తం పది ప్రశ్నలను చర్చించారు. జీరో అవర్ సబ్‌మిసన్‌తో పాటు మాజీ సభ్యుడు మరగబందు మృతి పట్ల నివాళి అర్పించారు.

# దుర్గగుడిలో తాంత్రిక పూజలు జరగలేదు

వివరించారు. ఈ వివాదానికి కారణమైన ప్రధానార్చకులు బద్రీనాథ్ బాబుపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయంలో భద్రతా లోపాలపై సమీక్ష చేసుకుంటామన్నారు. తనపై ఎవరైనా కుట్ర పన్నితే వారి కోరిక నెరవేరాలని అమ్మవారిని కోరుకుంటానని సూర్యకుమారి అన్నారు.

అంతా అవాస్తవం: బద్రీనాథ్ బాబు

దుర్గగుడిలో తాంత్రిక పూజలు జరిగినట్లు వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని ఆలయ ప్రధానార్చకులు బద్రీనాథ్ బాబు స్పష్టం చేశారు. మరుసటి రోజు ఉదయానికి గర్భగుడిని సిద్ధం చేయాలన్న తొందరలోనే తనకు సహాయకుడిగా ఓ వ్యక్తి తెచ్చుకున్నాను తప్ప ఇతర పూజలేవీ నిర్వహించలేదన్నారు. సహాయకుడిగా వచ్చిన వ్యక్తి కూడా కృష్ణా జిల్లాలోని ఓ ఆలయంలో అర్చకుడిగా ఉన్నారని... దేవాదాయ శాఖ నుంచి వేతనం తీసుకుంటున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో ఈవోను లాగడం సరికాదని అన్నారు.

# శ్రీ మహా కామేశ్వరి పీఠంలో పుష్యమాస పౌర్ణమి పూజలు

## - జనవరి 10న కాలసర్పదోష నివారణ - నాగశాంతి మహాయజ్ఞం



విశాఖపట్నం : పెందుర్తి సాధుమఠం దరి, కామేశ్వరి పీఠంలో పుష్యమాస పౌర్ణమి సందర్భంగా భక్తుల చేత గోపూజను మహర్షి యద్దనపూడి అయ్యన్నపంతులు చేయించారు. మంగళవారం జరిగిన ఈ పూజల్లో అమ్మవారికి, నాగదేవతకు రుద్రాభిషేకం, క్షీరాభిషేకం నిర్వహించి అమ్మవార్లకు పట్టు పీతాంబరాలు సమర్పించారు. పౌర్ణమి సందర్భంగా నవావరణార్చన చేశారు. అంతే కాకుండా భక్తులచేత కాలసర్పదోష నివారణ మహా యజ్ఞం నిర్వహించారు. 2018 సం॥రంలో జ్యోతిర్మండలంలో ప్రతినెలా 14 రోజులు 7 గ్రహాలు రాహు-కేతువుల మధ్య బంధించబడతాయి. ఆ 14 రోజుల సమయాన్ని కాలసర్ప యోగం అంటారని అయ్యన్నపంతులు వివరించారు. ఆ సమయంలో పుట్టిన పిల్లలకు జాతకంలో కాలసర్పదోషం ఉంటుందని తెలిపారు. ఈ దోషం ఒక భయానక మైన యోగంగా అభివర్ణించారు. జనవరి నెల 10వ తేదీ స్వాతి నక్షత్రం ఉందని, పీఠంలో కాలసర్పదోష నివారణ నాగశాంతి మహాయజ్ఞం నిర్వహిస్తామని మహర్షి యద్దనపూడి అయ్యన్నపంతులు తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలి



అచ్యుతాపురం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్ఎల్ఏ పంచకర్ల రమేష్‌బాబు ఆదేసించారు. మంగళవారం మార్టూరు గ్రామంలో జరిగిన జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో పాల్గొనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం గృహాలకు, పంట పొలాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని పంచకర్ల అన్నారు. అర్హులందరికీ స్కాలర్‌షిప్‌లు, పించన్‌లు, డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ, గర్భిణీ స్త్రీలకు శీమంతాలు చేసామన్నారు. అంతకముందు వెదురువాడలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ జి.ప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి తమ వ్యక్తిగత సమస్యలను ధరకాస్తు ద్వారా విన్నవించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్షన్ లాలం భవాని, ఎమ్‌పిపి చేకూరి శ్రీనివాసరాజు, జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, వైస్ ఎమ్‌పిపి రాజాన రమేష్ కుమార్, తాహశీల్దార్ బి.రవి కుమార్, ఎమ్‌పిడిఒ పి.బలరాముడు, యలమంచిలి ఏఎమ్‌సి చైర్మెన్ దూళి రంగనాయకులు, మార్టూరు సర్పంచ్ జి.లక్ష్మి, చొడపిల్లి సర్పంచ్ ఈగల అప్పలనాయుడు, వెదురువాడ సర్పంచ్ జి.రామలక్ష్మి రామజోగి, పుర్రే శ్రీనివాస యాదవ్, శీరా శ్రీను, టిడిపి కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

# అందరి సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

## సిఎస్ఐ ఛైర్మన్ ప్రబీర్ రాయ్ చౌదరి

విశాఖపట్నం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సిఎస్ఐ మేధావులు, ప్రొఫెసర్లు, పరిశీలకులు అందరి సమన్వయం సలహాల మేరకు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ చాప్టర్ ఆర్గనైజింగ్ ఛైర్మన్ ప్రబీర్ రాయ్ చౌదరి అన్నారు. మంగళవారం ఒక ప్రముఖ హోటల్లో సిఎస్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోవు 15 సంవత్సరాల్లో ఐటీ దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. దీనిలో భాగంగా 5, 6 తేదీల్లో గేట్‌వే హోటల్లో ఇంపెక్ట్ 2018 పేరిట కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ బలరాం, కెవిఎస్ఎస్ రాజేశ్వరరావు, అనిందియా పాల్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని డిమాండ్



విశాఖపట్నం: మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చేందుకు కృషి చేయాలని వైకాపా నాయకుడు తైనాల విజయ కుమార్ పేర్కొన్నారు. మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో జివియంసి గాంధీ విగ్రహం దరి చేపట్టిన రిలే నిరాహారదీక్ష మంగళవారం ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తైనాల విజయ కుమార్ మాట్లాడుతూ చేపలవేటపై ఆధారపడి వున్న మత్స్యకారులను ఎస్టీ జాబితాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌వారికి సంఘీభావం తెలుపుతూ మద్దతు పలికారు. అయితే సమస్యలు అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వం దృష్టికి రావడం లేదని, అధికారుల తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గుడివాడ అమర్‌నాథ్, కోలా గురువులు, సనపల చంద్రమౌళీ, గరికిన గౌరి, సత్తి రామకృష్ణారెడ్డి, మత్స్యకార నాయకులు బుడ్డా నీలకంఠం, గంటా పాపారావు, మోగి శ్రీరామమూర్తి , సూర్యనారాయణ, రాముడు, తిరుపతి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావుకు లాలం భవానీ, తెలుగు దేశం పార్టీ రూరల్ జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మున్సీపా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా ఉపాధ్యక్షులు అనూరాధ తదితరులు పాల్గొన్నారు.**



# ప్రారంభమైన సురభి నాటకం

## సురభి నాటకాలకు 132 ఏళ్ల చరిత్ర



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

అనకాపల్లి : తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతి గాంచిన, సురభి నాటకాలకు, 132 ఏళ్ల చరిత్ర ఉందని సురభి నాటకాల ముఖ్య పర్యావేక్షకులు ఆర్. నాగేశ్వరరావు, (సురబి బాబ్జీ ) తెలిపారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు మునగపాకలో ప్రసిద్ది చెందిన, సురభి నాటకం ప్రదర్సిస్తున్నారు ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మా పెద్దల సహకారంతో 1885 సంవత్సరంలో ఈ సురభి నాటక సంస్థ ప్రారంభమైందన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు దేశంలో అనేక చోట్ల వేలాది ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. మా నాటకాలు ఒక దృశ్య కావ్యంలా ఉంటాయని, అందుకే తాము ఎక్కడ ప్రదర్శించిన, తగిన గుర్తింపు ఆదరణ లబిస్తుందన్నారు. అలాగే ఫ్రాన్స్ దేశంలో కూడా మా ప్రదర్శన ఇచ్చామన్నారు. సురభి అనేది ఒక కుటుంబ సంస్థ అన్నారు. కేంద్రం తెలుగురాష్ట్రాల ప్రభుత్వాలు కూడా తమకు మంచి ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ప్రస్తుతం మునగపాకలో శ్రీకృష్ణ లీలలు, నాటకాల ప్రదర్శన జరిగిందన్నారు.

ఈ నాటకాలలో 60 మంది కళాకారులు పాల్గొ న్నారని, వారంతా ఒకే కుటుంబ సభ్యులన్నారు. భారీ సెట్టింగ్‌లు, ట్రిక్స్‌తో ఈ నాటకల ప్రదర్శించనున్నారు. ఈ నాటక ప్రదర్శనలు 2.15 నిమిషాలు ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనలు తిలకించి మంచి అనుబూతులు పొందాలని, ప్రజలను, కొణతాల అభిమానులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెంటకోట రమణబాబు, ఆడారి అచ్చింనాయుడు, కాండ్రేగుల చందు, నేమల పూర్ణశంకరరావు, కెఎం నాయుడు, సురభి కళాకారులు, కొణతాల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే జన్మభూమి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి అవంతి శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి : ప్రజలకు, అదికారులకు, వారదిగా పని చేయడమే, తన ధ్యేయమని, ఎంపి అవంతి శ్రీనివాస్, ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. పట్టణంలో విజయ రామరాజు పేట మాధవసదన్ వద్ద, ఐదవ విడత జన్మభూమి మా ఊరి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకే, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. సంక్షేమ పథకాలు ప్రజకు అందించడమే, తెలుగుదేశం పార్టీ లక్ష్యమని అన్నారు. చంద్రన్న భీమీ కట్టనివారు ఎవరైన ఉంటే ఎమ్మెల్యే పీలా, తాను సొంత నిధులతో భీమా చేయిస్తామని, అర్హులైన వారు ఎవ్వరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ సొంత ఇళ్లు నిర్మించి ఇవ్వడమే తెలుగుదేశం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అనకాపల్లి జీవిఎంసీకి అమృత స్కీములో తాగునీటి సదుపాయాన్ని మెరుగుపరిచేందుకు 120 కోట్లు రూపాయలు మంజూరయ్యా యన్నారు. ఈనిధులతో ప్రతీ ఇంటికి 2018 నాటికి ఫిల్టర్ వాటర్ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్, షేక్ సుబానీ, ఏసిపీ అమ్మాజి రావు, టీడీపీ నాయకులు డాక్టర్ సత్యవతి, విష్ణుమూర్తి, గుత్తా ప్రభాకరచౌదరి, మళ్ల సురేంద్ర, బివిఎంకె జోగినాయుడు, కొణతాల వెంకటరావు, కొణతాల రత్నకుమారి, తాడి రామకృష్ణ, పోల్నాటి అప్పారావు పాల్గొన్నారు.

# శ్రీవామన అలంకరణలో అప్పన్నస్వామి



సింహాచలం: శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి కొలువై వున్న సింహగిరిపై ధనుర్మాసోత్సవాల్లో భాగంగా జరుగుచున్న రాపర్తి ఉత్సవంలో స్వామి వారిని 'వామన' అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ముందుగా స్వామివారిని తెల్లవారుజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, పవిత్రమైన గంగధార జలాలతో అభిషేకించారు. నిత్యారాధనలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ఉత్సవమూర్తులైన గోవిందరాజుస్వామిని స్వర్ణాభరణాలతో అలంకరించారు. తదుపరి సాయంత్రం సింహగిరిపై స్వామి వారిని పల్లకిపై ఆశీనులు చేసి, వేద మంత్రోచ్ఛరణాల నడుమ మాడా వీధుల్లో తిరువీధి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామివారు పది రోజుల పాటు ఒక్కొక్కరోజు ఒక్కొక్క అవతారంలో దర్శనమిస్తారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## ఎంపీపీ, జెడ్పీటీసీలు మాసవరపు, పైలా



పరవాడ:ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం పరచుకొవాలని ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు జడ్‌పిటిసి సభ్యులుపైల జగన్నాధరావు పిలుపునిచ్చారు. పెదముషిడివాడలో మంగళవారము ప్రారంభించిన ఐదోవిడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో వీరు పోల్గొని మాట్లాడారు. గ్రామసభల ద్వారా ప్రభుత్వ పథకాలను చేరవేసుందుకు జన్మభూమి మాఊరు కార్యక్రమన్ని నిర్వహిస్తుందన్నారు. అనంతరము పలువురు లబ్ధిదారులుకు రేషన్ కార్డులు, పించన్లు, విద్యార్థులుకు స్కాలర్ షిఫ్ లుతో పాటు చంద్రన్న కానుకులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్&ఝ బండారు అప్పలనాయుడు, ఎంపిడివో కె.కరుణా కుమారి, మండల వ్యవసాయాదికారి పోతలసత్యనారాయణ, వెలుగుఎపిఎంరంగారావు, సర్పంచ్ బంధం నూకరత్నం, ఎంపిటిసి సాలాపు అమ్మాజి,పెదముషిడివాడ కార్యదర్శి యస్ ప్రశన్నకుమార్ ,బొండా సన్నిధేముడు, సాలాపుగోవింధ, కోమటి వెంకటరమణ తథితర్లుపోల్గోన్నారు. ఈదులపాకబోనంగిలో: బొద్దపువాని పాలెంలో నిర్వహించిన మరోజన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఎంపిపి మాసవరపుఅప్పలనాయుడు, జడ్ పిటిస ి పైలజగన్నాధరావు పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరముకోసం ప్రభుత్వం ఈకార్యక్రమం చేపట్టిందన్నారు. అనంతరము కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు , పించన్లు, విద్యార్థులుకుస్కాలర్ షిప్ లుతో పాటుచంద్రన్నకానుకలును పంపిణీ చేసారు.పరవాడతహశీల్దార్ మల్లేశ్వరావు అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయితీ విస్తరణాదికిరి వి.హేమసుందరరావు, మండల విద్యాశాఖ అధికారి ఎం.సునీత, సర్పంచ్ బోద్ధపునూకరత్నం, ఎంపిటిసి గొర్లిశ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోలపర్తి శ్రీను ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

అనకాపల్లి : నరేంద్రమోడీ పిలుపుమేరకు స్దానిక గవరపాలెంలో బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్ 325 కార్యక్రమాన్ని, మంగళవారం పట్టణ బిజేపి అధ్యక్షులు కోలపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బిజేపి యువమోర్చ జాతీయ నాయకులు స్వచ్ఛభారత్ మెంబర్ ఆడారి కిషోర్, నిర్వహించారు. ఈ సందర్బంగా కిషోర్ మాట్లాడుతూ ప్రతీ రోజు విద్యార్దులందరూ 5 నిమిషాలు స్వచ్ఛబార్‌త్ కార్యక్రమం ఇంట్లోని, వీదులలోని, పాఠశాలలో నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో కర్రి రామకృష్ణ, కోరిబిల్లి సోమునాయుడు, కోరిబిల్లి కుమార్, బుద్ద పాండు, స్కూల్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు ఎ.వి. బ్రహ్మానందం, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టరు



అడ్డూరు జన్మభూమి కార్యక్రమంలో లబ్దిదారులకు ఫించన్లు అందిస్తున్న కలెక్టరు

చోడవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు ప్రవీణ్ కుమారు తెలియజేసారు. జిల్లా పరిషత్తు సి.ఈ.ఒ. జయప్రకాషు నారాయణ అధ్యక్షతన మంగళవారం మండలంలోని అడ్డూరు గ్రామంలో నిర్వహించిన 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్ధాయిలో అరుహులైన వారందరికి ఫించన్లు, ఇళ్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగునకు, ఓ.డి.ఎఫ్ గ్రామాల ఏర్పాటుకు అధికారులు, ప్రజాప్రతినిదులతో స్దానికులు సహకరించాలన్నారు. జన్మభూమి కార్యక్రమంలో చోడవరం మండలానికి సుమారు 2,600 ఫించన్లు మంజూరయ్యాయన్నారు. అలాగే రేషను కార్డుల కోసం ఇప్పటి వరకు సుమారు 600 దరఖాస్తులు అందాయన్నారు. మండలంలో అడ్డూరుతో బాటు వెంకన్నపాలెం, దుడ్డుపాలెం. డి.బుచ్యెయ్యపేట గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సమస్యలపై గతంలో స్పందించని అధికారులు మరల ఏ ముఖంతో అడుగుపెట్టారంటూ పలు గ్రామాల్లో అధికారులను దుయ్యబడుతున్నారు. జన్మభూమి కమిటీల సిఫార్సులతో అర్హులైన వారికి ఫించన్లు, ఇళ్లు నిలిపివేస్తున్న అధికారులు జన్మభూమి పేరుతో గ్రామాల్లోకి రావడం పట్ల అక్కడక్కడ గ్రామస్దులు తిరగబడుతున్నారు. ప్రజలు అడిగే ప్రశ్నలకు అధికారులు నీళ్లు నములుతూ కార్యక్రమాన్ని దాటవేస్తున్నారు. జన్మభూమి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజలు, అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతీరోజూ మధ్యాహ్నం 3 గంటలలకు ప్రసంగిస్తారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి టి.వెంకటేశ్వరరావు, ఎం.పి.డి.ఒ. జి.వి.చిట్టిరాజు, తహశీల్దారు టి.వి.కె.రవి, హౌసింగు డి.ఈ. రాంప్రసాదు, గ్రామీణ త్రాగునీటి సరఫరా విభాగం డి.ఈ. భారతి తదితర అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

## రాజకీయ రజనీ!

రజనీకాంత్ పార్టీ పేరు, సిద్ధాంతాలను ఇంకా ప్రకటించలేదు. అయినప్పటికీ రజనీకాంత్ అనుసరించే విధానాలు ఏమిటో ఆయన ప్రకటనలను బట్టి తెలుస్తున్నది. ఆయన అసెంబ్లీ ఎన్నికలలో అన్ని స్థానాలకు పోటీ చేస్తానన్నారు. అంటే ఇప్పుడున్న ద్రవిడ పార్టీలను రెండింటినీ ఆయన వ్యతిరేకిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలపై స్పష్టత ఇవ్వడం లేదు. సందర్భాన్ని బట్టి నిర్ణయిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా చాలా వ్యవధి ఉన్నది. ముందుగా వచ్చేవి లోక్‌సభ ఎన్నికలే. అయినప్పటికీ హడావుడిగా ఎందుకు పార్టీ పెడుతున్నట్టు అనే సందేహం కలుగుతున్నది. ఎట్టకేలకు నటుడు రజనీకాంత్ తమిళ రాజకీయాల్లో ప్రవేశిస్తున్నట్టు ప్రకటించారు. రజనీకాంత్, కమల్‌హసన్ రాజకీయాలలోకి ప్రవేశించనున్నట్టు కొంతకాలంగా చెబుతూనే ఉన్నారు. కమల్‌హసన్ ఒకడుగు ముందుకు వేసినట్టు కనిపించినప్పటికీ, మళ్ళా స్తబ్దుగా మారారు. దీంతో ఇక రజనీకాంత్ ముందడుగు వేస్తారా అనే అంశంపై అందరి దృష్టి నిలిచింది. అన్నా డీఎంకు తిరుగుబాటు అభ్యర్థి, శశికళ బంధువు దినకరన్ ఇటీవల జయలలిత మరణం వల్ల ఖాళీ అయిన ఆర్‌కే నగర్ నియోజకవర్గం నుంచి గెలువడంతో భవిష్యత్ రాజకీయాలు ఎట్లా ఉంటాయనే చర్చ మొదలైంది. ఈ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడిన తరువాత- రజనీకాంత్ తన అభిమాన సంఘాలతో ఐదు రోజులపాటు చర్చలు జరిపారు. ఈ చర్చలు ముగిసిన వెంటనే తాను రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్టు ఆదివారంనాడు ప్రకటించారు. రెండు ద్రవిడ పార్టీలతో ప్రజలు విసిగిపోయి ఉన్నారనే అభిప్రాయం ఇటీవలి కాలంలో వ్యక్తమవుతున్నది. రాజకీయాలలో కొత్త నీరు చేరాలని ప్రజలు కోరుకుంటున్న దశలో రజనీకాంత్ కొత్త రాజకీయపక్షం స్థాపిస్తున్నట్టు ప్రకటించారు. తన రాజకీయ ప్రవేశం తక్షణావసరమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అవినీతిని అంతమొందించి, నిజాయితీతో కూడిన, పారదర్శక పాలన నెలకొల్పుతానని, అధ్మాత్మిక రాజకీయాలు నెరుపుతానని ఆయన వివరించారు. తాము ఎన్నికైతే మూడేండ్లలో వాగ్దానాలను అమలు చేస్తామని, చేయలేకపోతే వెంటనే రాజీనామా చేస్తామని చెప్పడాన్ని బట్టి ఆయన నిబద్ధత గల రాజకీయాలను ప్రచారం చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తున్నది. అవినీతి రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రచారం సాగించి కేజ్రీవాల్ ఢిల్లీలో విజయవంతం కావడం గమనార్హం. రజనీకాంత్ రాజకీయాలలో నెగ్గుకురాగలరా అనే విషయం ఎట్లా ఉన్నా, ఆయన ప్రవేశించిన సందర్భం మాత్రం అనుకూలంగా ఉన్నది. జయలలిత మరణించడం, కరుణానిధి వృద్ధాప్యంతో క్రియాశీల రాజకీయాలకు దూరం కావడం వల్ల తమిళనాట రాజకీయ శూన్యం ఏర్పడ్డది. జయలలి త తరువాత అన్నాడీఎంకేలో చెప్పుకోదగిన నాయకుడు ఒక్కరూ లేరు. గత ఏడాది అంతా నాయకుల కుమ్ములాటతోనే గడిచింది. అన్నాడీఎంకేలోని రెం డు పక్షాలు పదవుల కోసం తగవులాడుకోవడం, శశికళ ప్రాబల్యం నుంచి బయటపడి అధికారం కాపాడుకోవడానికి ఒక్కటి కావడం మొదలైన పరిణామాలన్నీ ప్రజలకు రోత కలిగిస్తున్నాయి. జయలలిత మరణం వల్ల ఖాళీ అయిన ఆర్‌కే నగరం నియోజకవర్గం నుంచి దినకరన్ ఎన్నికయినప్పటి కీ, ఈ ఎన్నికల ఫలితాన్ని రాష్ట్రంలో శశికళ పట్ల ఉన్న ఆదరణకు సూచికగా భావించలేము. డీఎంకే పరిస్థితి కూడా గొప్పగా లేదు. గత అసెంబ్లీ ఎన్నిక ల ముందు కరుణానిధి వారసత్వం కోసం ఇరువు రు కుమారుల మధ్య సాగిన కలహం పార్టీ విజయావకాశాలను దెబ్బకొట్టింది. స్టాలిన్ వైపు కరుణానిధి మొగ్గు చూపినప్పటికీ, ఆయకు తండ్రికి ఉన్నటువంటి జనాకర్షణ లేదు. ఏడాదికాలంగా తమిళనాడు రాజకీయం అనేక మలుపులు తిరిగింది. అసెంబ్లీలో బయటా వివిధ సందర్భాలలో ప్రతిపక్ష నేత అయిన స్టాలిన్ పరిణత వైఖరిని ప్రదర్శించలేకపోయారు. అన్నాడీఎంకే, డీఎంకే పార్టీలలో ఏదో ఒకటి అధికారంలోకి రావడం, అవినీతి పాలన సాగించడం, ప్రజలు విధిలేక రెండింటిలో ఏదో ఒక దానిని ఎన్ను కోవడం ఎంతో కాలంగా సాగుతున్నది. ఈ రెండింటికి భిన్నంగా విశ్వసనీయమైన మరో రాజకీయపక్షం లేదు. ఈ రాజకీయ శూన్యత రజనీకాంత్‌కు అనుకూలాంశం. రజనీకాంత్ పార్టీ పేరు, సిద్ధాంతాలను ఇంకా ప్రకటించలేదు. అయినప్పటికీ రజనీకాంత్ అనుసరించే విధానాలు ఏమిటో ఆయన ప్రకటనలను బట్టి తెలుస్తున్నది. ఆయన అసెంబ్లీ ఎన్నికలలో అన్ని స్థానాలకు పోటీ చేస్తానన్నారు. అంటే ఇప్పుడున్న ద్రవిడ పార్టీలను రెండింటినీ ఆయన వ్యతిరేకిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలపై స్పష్టత ఇవ్వడం లేదు. సందర్భాన్ని బట్టి నిర్ణయిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా చాలా వ్యవధి ఉన్నది. ముందుగా వచ్చేవి లోక్‌సభ ఎన్నికలే. అయినప్పటికీ హడావుడిగా ఎందుకు పార్టీ పెడుతున్నట్టు అనే సందేహం కలుగుతున్నది.

# నేటి నుంచి సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్

### రఘుఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహణ .. ఐదు రాష్ట్రాల నుంచి పాల్గొననున్న 98 టీంలు

ఆంధ్రవిశ్వవిద్యాలయంః రెండున్నర దశాబ్దాల కాలం తరువాత సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్(మెన్స్) టోర్నమెంట్‌ను నిర్వహిస్తోంది. రఘు ఇంజనీరింగ్ కళాశాల సౌజన్యంతో ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు పోటీలు జరగనున్నట్లు ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు. మంగళవారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఐదు రాష్ట్రాల నుంచి 98 క్రీడా బృందాలు ఈ పోటీలకు హాజరవుతున్నాయి. 1900 మందికిపైగా క్రీడాకారులు, టీం సిబ్బంది, కోచ్‌లు, మేనేజర్లు ఈ పోటీలకు విశాఖ నగరానికి వస్తున్నారన్నారు. వర్సిటీ గతంలో 1982, 1992 సంవత్సరాలలో ఈ పోటీలకు ఆతిధ్యం కల్పించిందన్నారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు రఘు ఇంజనీరింగ్ కళాశాలలో ఈ పోటీలను రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభిస్తారు. కార్యక్రమంలో జెఎన్‌టియూకె వీసీ ఆచార్య వి.ఎస్.ఎస్ కుమార్ తదితరులు పాల్గొంటారు. నాకౌట్ విధానంలో పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడా టీంలను నాలుగు పూల్స్‌గా విభజించడం జరిగిందన్నారు. గత సంవత్సరం సెమీఫైనల్స్‌కు చేరిన టీంలు నేరుగా సూపర్ క్వార్టర్స్‌లో పాల్గొనడం జరుగుతాయన్నారు. బిసిసిఐ, ఏసిఏకు చెందిన ఎంపైర్లు మ్యాచ్‌లను నిర్వహిస్తారన్నారు. ఆన్‌లైన్ స్కోరింగ్ విధానాన్ని ఈ టోర్నమెంట్‌కు అమలు జరుపుతున్నామన్నారు. దీనిని తొలిసారిగా ఇంటర్ యూనివర్సిటీ క్రీడాపోటీలకు అమలు చేయడం జరుగుతోందన్నారు. కోచ్‌లు, మేనేజర్స్, సాంకేతిక సిబ్బందికి భోజన వసతిని రఘు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తోందన్నారు. క్రీడాకారులకు అవసరమైన రవాణా సదుపాయాన్ని ఉచితంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటికోసం ప్రత్యేకంగా 20 బస్సులను ఏర్పాటు చేసామన్నారు. రైల్వే స్టేషన్‌లో ప్రత్యేకంగా ఒక హెల్ప్‌డెస్క్‌ను నిర్వహిస్తున్నామన్నారు. రఘు కళాశాలకు చెందిన వంద మంది వలంటీర్లు కార్యక్రమాన్ని సమన్వయం జరుపుతున్నారన్నారు. రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి రఘు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వలన విశాఖకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. విభిన్న రాష్ట్రాలకు మన నగర విశిష్టత, వసతులపై అవగాహన ఏర్పడుతుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంతో కలసి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తద్వారా క్రీడల వికాసం, యువతకు క్రీడల పట్ల ఉత్సుకత కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, ఏయూ క్రీడా విభాగ సంచాలకులు ఆచార్య ఎన్.విజయ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వేదికలు.....


రఘు ఇంజనీరింగ్ కళాశాల, విజయ నగరం ఎంవిజిఆర్ కళాశాల, సర్ విజ్జి స్టేడియం, జెఎన్‌టియూకె విజయనగరం, ఎం.ఆర్ కళాశాల, విశాఖలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, రైల్వే స్టేడియం, పోర్ట్ స్టేడియం, స్టీల్‌ప్లాంట్ ఉక్కు స్టేడియం, స్టీల్ ప్లాంట్ త్రిష గ్రౌండ్‌లలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. రఘు ఇంజనీరింగ్ కళాశాలలో 30 టీంలకు, స్టీల్ ప్లాంట్‌లో 16 టీంలు, ఏయూలో 52 టీంలకు వసతి సదుపాయం కల్పించడం జరుగుతోందన్నారు. ఈ పోటీలలో విన్నర్, రన్నర్‌లుగా నిలచిన వారు రోహ్‌టక్‌లోని ఎం.డి యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుందన్నారు. విజేతలు బిసిసిఐ నిర్వహించే సర్ విజ్జి ట్రోఫీలో పాల్గొనే అవకాశముంది

# హార్వర్డ్ సదస్సుకు కేటీఆర్, అమరీందర్



వాషింగ్టన్: ఫిబ్రవరి 10, 11వ తేదీల్లో హార్వర్డ్ యూనివర్సిటీలో జరగనున్న 15వ భారత వార్షిక సదస్సుకు కేంద్ర మంత్రి సురేశ్ ప్రభు, పంజాబ్ సీఎం అమరీందర్, సినీ నటుడు కమల్ హాసన్ సహ పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ సదస్సులో 'భారత్ -అద్భుత ఆవిష్కరణలు' అనే అంశంపై చర్చ జరగనుంది. సదస్సుకు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి తారక రామారావు, బీజేపీ ఎంపీ పూనమ్ మహాజన్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి, నటి దివ్య స్పందన, క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ ఆదిల్ జైనుల్‌బాయ్ తది తరులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు.

# ఉపగ్రహాలకు రోబోలతో రిపేరు!



వాషింగ్టన్: అంతరిక్షంలో చక్కర్లు కొట్టే ఉపగ్రహాలకు ఇంధనాన్ని నింపడం, మరమ్మతులు చేయడంతో పాటు అవసరమైతే శత్రుదేశాల ఉపగ్రహాలను ధ్వంసం చేసేందుకు వీలుగా రోబో శాటిలైట్ల తయారీకి అమెరికా సిద్ధమైంది. ఇందుకోసం అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ(నాసా), అమెరికా రక్షణ పరిశోధనా విభాగం 'డార్పా' జట్టుకట్టాయి. 'సర్వీస్ స్టేషన్స్ ఇన్ ఆర్బిట్స్'గా వ్యవహరించే వీటివల్ల కక్ష్యల్లోని ఉపగ్రహాల జీవితకాలం బాగా పెరగనుంది. ప్రస్తుతం ఉపగ్రహాల్లో తలెత్తే లోపాలు సరి చేసేందుకు చాలా ఖర్చవుతోంది. కానీ ఈ సర్వీస్ స్టేషన్ల ద్వారా ఖర్చు బాగా తగ్గే వీలుంది. అంతరిక్ష యుద్ధం తలెత్తితే శత్రుదేశాల ఉపగ్రహాలను నాశనం చేయగల సత్తా వీటికి ఉంటుంది.

# కోస్టారికాలో కుప్పకూలిన విమానం

### - 12 మంది దుర్మరణం-

శాన్‌జోస్: ఒకే ఇంజిన్ ఉన్న సెస్నా విమానం కూలి పోవడంతో ఇద్దరు పైలెట్లతో పాటు 10 మంది అమెరికన్లు ప్రాణాలు కోల్పోయిన ఘటన కోస్టారికాలో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు దుర్మరణం చెందారు. పుత్నాఇస్లిట నుంచి శాన్‌జోస్‌కు ఆదివారం సాయంత్రం బయలుదేరిన సెస్నా విమానం గ్వాన్‌క్యాస్ట్‌లోని అటవీప్రాంతంలో కూలి పోయిందని కోస్టారికా ప్రభుత్వం తెలిపింది.

ఈ ప్రమాదంలో విమానంలోని వారందరూ చనిపోయి నట్లు వెల్లడించింది. మంటల్లో కాలిపోతున్న విమాన శకలాల వీడియోను, ఫొటోల్ని విడుదల చేసింది. మృతుల



కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. మ ృతులకు సంబంధించి 'నేచుర్ ఎయిర్' విమానయాన సంస్థ అందించిన వివరాలు మాత్రమే తమవద్ద ఉన్నారనీ.. వీటి అధికారిక ధ్రువీకరణ కోసం ఎదురుచూస్తున్నట్లు వెల్లడించింది. ఈ ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరుపుతున్నట్లు కోస్టారికా ప్రభుత్వం తెలిపింది.

## కవి సమయం

# మధుర భాషణం

మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం
ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట
వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం
జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి
ప్రేమతో కూడిన మధురమైన పలుకులు
నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి
మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు
అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు
కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి
మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును
మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు
మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం
అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు
ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు
మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం
మహనీయిలుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం

కవిత రచన :
సి . ప్రతాప్
సెల్ నెం: 90636 22665

# పంచాంగం

| మాసం : ధనుర్మాస; తిథి : బ.పాఢ్యమి ఉ.6.41; విదియ రా.తె.4.19; వ.రాజ7.25ల 8.54. | బుధవారం 03-01-2018 |
|---|---|

**మేషం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** : ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెం టేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యో గస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్ర బృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరి ష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాథి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంత రంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి

# పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కధలు



**భా**రత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్ధం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

## సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుం ది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుం దేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## ఘనంగా
# 5వవిడత జన్మభూమి–మా ఊరు కార్యక్రమం

కొయ్యూరు: జన్మభూమి- మా ఊరు 5వవిడత మండలంలో ఘనంగా ప్రారంభ మయ్యాయి. డౌనూరు, మూలపేట, చిట్టింపాడు, గదబపాలెంలో తహశీల్దార్ రమాదేవి టీం, ఎంపీడీఓ ఇమ్మ్యానుయేల్ టీంలు పాల్గొన్నారు. డౌనూరులో మండల ప్రత్యేకాధికారి కారిణి పార్వతమ్మ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు జన్మభూమి కార్యక్రమంను విజయవంతం చేయాలన్నారు. అదికకారుల నిర్లక్ష్యం, అవగాహన లేక అభివృద్ధి ఎంత జరిపారు అనే విషయాలు మండలంలోని ఆయా పంచాయితీ కార్యాలయాల వద్ద ప్రజలకు తెలపడంలేదని, అలాగే ఫిర్యాదులకు రశీదులు యివ్వడం లేదన్నారు. అభివృద్ధికి తాము సహకరిస్తామని బీజేపీ రాష్ట్ర యువజన మోర్చా నాయకుడు లోకుల గాందీ అన్నారు.

గదబపాలేంలో ఎంపీపీ జి.సత్యనారాయణ చేతుల మీదుగా చంద్రన్నకానుకలు ఇచ్చారు. డౌనూరులో గర్భిణీలకు సామూహిక సీమంతాలు సీడీపీఓ గౌతమి, ఇఓపిఆర్ వరలక్ష్మి చేపట్టారు. దరఖాస్తులు స్వీకరించారు. కొంత మంది లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గాడీ శ్రీయకారులు, జెఈ బసవేశ్వరరావు, ఏటిడబ్ల్యూ శ్రీనివాస రావుతో పాటు అన్ని శాఖల అధికారులు, సర్పంచ్‌లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిహెచ్‌యంపిఎలో సభ్యత్వం స్వీకరించిన
# వివిధ మండల సభ్యులు

వడ్డాది : విశాఖపట్నం జిల్లా వడ్డాది గ్రామంలో డా.సుంకరణం.శ్రీరామచంద్రమూర్తి హస్పటల్ నందు మంగళవారం బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపి లో బుచ్చియపేట మండల పరిధిలో సభ్యులు, జిల్లాలోని వివిధ మండల సభ్యులు బి.హెచ్.యం.పి.ఎ లో సభ్యత్వం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బత్తుల. తాతయ్యబాబు,బేసిక్ హెల్త్ కేర్ గౌరవ అధ్యక్షుడు డా.సుంకరణం.శ్రీరామ చంద్రమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి బత్తుల. తాతయ్యబాబు మాట్లాడుతూ పల్లెల్లో గ్రామీణ వైద్యుల అవస్యకత ఎంతైనా ఉందని గ్రామీణ వైద్యులు తమ పరిధిలో మాత్రమే వైద్యము చేయాలని సూచించారు. డా.యస్.శ్రీరామ చంద్రమూర్తి మాట్లాడుతూ పల్లెల్లో గ్రామీణ వైద్యులు లేనిచో పల్లె అధోగతి పాలవుతుందని అన్నారు.

ప్రతీ ఒక్కరు పట్టణ వైద్యము చేయించు కోలేరని,పట్టణాలను వెల్లలేని వారు గ్రామీణ వైద్యులనే ఆశ్రయిస్తారని కావున మేము ఎప్పుడూ గ్రామీణ వైద్యులకు వ్యతిరేకము కాదని త్వరలో మీ అందరికీ ప్రభుత్వం తగిన గుర్తింపు ఇస్తుందని చెప్పారు.ఈ సందర్భంగా బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంఘ ప్రదాన కార్యదర్శి పదిలం.బెన్నబాబు మాట్లాడుతూ బేసిక్ హెల్త్ కేర్ సభ్యులు ప్రతీ ఒక్కరు తమ పేర్ల ముందు డాక్టర్ అనే పదాన్ని వాడరాదని పేర్ల చివర ఎటువంటి డిగ్రీలు పెట్టవద్దని. ప్రాథమిక చికిత్సా కేంద్రం అని మాత్రమే బోర్డులు పెట్టాలని,అదేవిధంగా బేసిక్ హెల్త్ కేర్ వైద్యులు ప్రాథమిక వైద్యము చేసి తదుపరి వైద్యము కొరకు తమకు దగ్గరలో ఉన్న గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి పంపవలెనని సూచించారు.

ఈ కార్యక్రమంలో బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ ఉపాధ్యక్షులు నీలాతి.ప్రసాద్, వామనమూర్తి, బి.శ్రీరామూర్తి, మండల అధ్యక్ష, కార్యదర్శిలు దండి.నూక రాజు, దండి.రవి, చంటి, కార్యవర్గ సభ్యులు బి.రమణమూర్తి, శీరం.శ్రీనివాస్, బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మభూమి-మా ఊరును పండగలా నిర్వహించాలి




అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం గ్రామ పంచా యతీలో జన్మభూమి- మా ఊరు ను ప్రతీ ఒక్కరూ పండగలా నిర్వహించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల. సుబ్బారావు పిలుపునిచ్చారు. అలాగే పార్టీలకు అతీతంగా అర్హులు అందరికీ అన్ని పథకాలు అందజేస్తున్నా మన్నారు.ఈ కార్య క్రమంలో రాజాల.గంగాభవాని,దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ పర్వత. రాజబాబు, రాజాల చిట్టిబాబు, పర్వత.సురేష్,టౌన్ అధ్య క్షుడు వీర్ల.సూరిబాబు, మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్తిబాబు, బలువు రాంబాబు, మడ్డు వీరబాబు, పలివెల సతీష్, బండారు రాంబాబు, బండారు.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు
# ప్రతి లబ్ధిదారునికి అందాలి
### ఎంపీపీ గుజ్జెల పైడితల్లి

అనంతగిరి : మండలంలోని అనంతగిరి పంచాయతీ కేంద్రములో అయిదవ విడత జన్మభూమి కార్యక్రమం మొదటిరోజు సామాజిక భవనం లోజరిగినది జన్మ భూమి మాఊరు కార్యక్రమంలోముఖ్య అథిధిగా పాల్గొన్న గుజ్జెల పైడితల్లి మాట్లాడుతూ ప్రభుత్వ చేపడుతున్న అనేకసంక్షేమపథకా లు అర్హులైన ప్రతి ఒక్కరకీ చేరేలా అధికారులు సహకరించాలని అని కోరారు

ప్రభత్వం ఎన్నోసంక్షేమపథకాలు చేపడుతున్న ప్పటకీ క్షేత్రస్తాయిలో ప్రచారం చేయడంలో అధికారులు విఫలమవుతు న్నారని ఆమె అన్నారు ఇప్పటికైనా ప్రతి ఒక్కలబ్ధిధారునికి అందెలా చర్యలుచేపట్టాలని సూచించారు నోడల్అధికారి అనంతగిరి తహసీల్దార్ జయప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రపభుత్వం చేపడుతున్నసంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలచే ప్రతిఙ చేయించారు ఈకార్యక్రమంలో స్తానిక సర్పంచ్ శెట్టినీలవేణి. ఎంపీ టీసీ ధీసరిగంగరాజు ఎమ్ఈఓ యల్బి వెంకటరావు పీఆర్ఏఈ ఈ మాణిక్యం ఆర్ డబ్ల్యూ ఏఇఇ చిరంజీవి ఏటిడబ్ల్యు సూర్యనారాయణ




గూహ నిర్మాణ ఏఈఈ రవి బాబు. డాక్టర్ పాతిమా బేగం బూరిజ లక్ష్మీ స్తానిక నాయకులు మొసియా జోగులు మండలతెలుగు దేశంపార్టీనాయకులు అంటిపర్తి బుచ్చిబాబు కార్యదర్శి తడబరిక ఆనందరావు జన్ని అప్పారావు పాల్గొన్నారు.

# అభివృద్ధే ధ్యేయంగా చంద్రబాబు పాలన



పెద్దిపాలెంలో నూతన రేషన్‌కార్డులను అందిస్తున్న ప్రజాప్రతినిధులు

మాకవరపాలెం ; రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన సాగుతుందని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వబ్బల రెడ్డి వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం మాకవర పాలెం మండలంలోని పెద్ది పాలెంలో జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్య క్రమంలో భాగంగా గ్రామల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఏడాది పాటు అన్ని శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తామన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమల్లో ఎలాంటి అలసత్వం లేకుండా చర్యలు తీసుకోవడంలో ముఖ్యమంత్రి చొరవ అభినందనీయమన్నారు. అనంతరం నూతన రేషన్‌కార్డుల పంపిణీ చేపట్టారు. ఆరోగ్య, అంగన్‌వాడీ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించి సామూహిక సీమంతాల కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌కుమార్, సర్పంచి పైల సత్యవతి, మాజీ సర్పంచి బోళెం సన్నిబాబు, జన్మభూమి కమిటీ సభ్యులు రుత్తల నానాజీ, కైసర్ల సత్యన్నారాయణ, ఉప తహసీల్దార్ కె.ప్రసాద్ రావు, పంచాయితీ విస్తరణాధికారి ఎస్.సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్‌ఫోర్స్ డైరీ ఆవిష్కరణ

తిరుపతి : ఏపీ ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక ప్రత్యేక కార్యదళం (టాస్క్‌పోర్స్) డైరీని ఐజీ కాంతారావు ఆవిష్కరించారు. తిరుపతి నగర పరిధి కపిలతీర్థంలోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.



**ప్రముఖ వ్యాపార వేత్త, కొణతాల వీరాభిమాని, కాంగ్రేగుల చందు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.**




**ఎన్‌రిచ్ సంస్థ ఆధ్వర్యంలో జివియంసి వెనుకవైపు వున్న శ్రీ సేవా సదన్ హైస్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. బిల్డర్ ఎన్.వి.శ్రీనివాస్ ఈ సంస్థ ద్వారా 150మంది పిల్లలకి స్టేషనరీ, బుక్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు బాగా చదివి స్కూల్‌కి మంచిపేరు తీసుకురావాలని ఆకాక్షించారు. ఇంకా ఈ కార్యక్రమాలు ఎన్‌రిచ్ సంస్థ వ్యవస్థాపకుడు తిలక్ పట్నాయక్, సెక్రటరీ డి.వి.మూర్తి, పి.ఎ. భాస్కర్, ఎస్‌విఎన్.మూర్తి, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.**

## 4న ఉద్యోగ మేళా

చిత్తూరు : ప్రైవేటు సంస్థ డీమార్ట్‌లో ఉద్యోగ ఖాళీల భర్తీ నిమిత్తం ఈనెల నాలుగో తేదీన ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎస్వీరమణ తెలిపారు. క్యాషియర్, ప్యాకర్స్, సేల్స్ అసోసియేట్స్ విభాగాల్లో ఖాళీల భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు పదోతరగతి/ఇంటర్/డిగ్రీ ఉత్తీర్ణులై, వయస్సు 19-25 సంవత్సరాల్లోపు ఉండాలన్నారు.

ఇతర వివరా లకు కార్యాలయంలో సంప్రదిం చాలన్నారు. ఆసక్తి కల్గినవారు 4వ తేదీన ఉదయం 9 గంటలకు చిత్తూరులోని జిల్లా ఉపాధి కార్యా లయం వద్ద హాజరు కావాలని ఆయన వెల్లడించారు.

## పెద్దాపురంలో ప్రారంభమైన
# జన్మభూమి-మాఊరు

పెద్దాపురం: జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల సభలు నిర్వహించనున్నట్లు కమిషనర్ శేషాద్రి-ఎంఆర్ఓ.వరహాలయ్య తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి ఉ.11.30 వరకు కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. ఈ సభలో రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించబడునని, ఈ వార్డులకు సంబంధించిన సభలకు మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు పాల్గొనెదరని తెలిపారు.

## అన్ని గ్రామాలలో పింఛన్లు పంపిణీ

పెద్దాపురం: నిరుపేద వృద్ధులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని ఆర్.బి.పట్నం విఆర్ఓ గోపాలకృష్ణమూర్తి తెలిపారు. మండల పరిధిలో పలు గ్రామాలలో పింఛన్లు పంపిణీ చేశారు. పంచాయితీ కార్యదర్శి భారతి ఆధ్వర్యంలో పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పింఛనుదారులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సింహాద్రి అప్పన్న హుండీ ఆదాయం రూ.57.85లక్షలు



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి వారికి భక్తులు కానుకుల రూపంలో సమర్పించిన హుండీ ఆదాయం మంగళవారం ఈఓ కె.రామచంద్రమోహన్ పర్యవేక్షణలో సిబ్బంది లెక్కించారు.

**నగదు రూపేణా : 57,85,753/రూ॥లు**

**బంగారం : 4 గ్రా॥లు/80 మి.గ్రా॥లు**

**వెండి : 3 కేజీల 480 గ్రాములు.** ఆదాయం పదమూడు రోజులకు గాను లభించినట్లు అధికారులు తెలిపారు.

## బొగ్గులారీల సమస్యను పరిష్కరించండి
### ఎమ్మెల్యే బండారుకు అఖిలపక్ష నేతలు వినతి



పరవాడ: హిందుజా పవర్ ప్లాంట్ కు బొగ్గును రవాణా చేసే వాహనాలు దూళి, కాలుష్యం నుంచి ప్రజలను కాపాడాలని కోరుతూ అఖిలపక్ష నేతలు మంగళవారము స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తికి వినతిపత్రము అందజేశారు. ఈ బొగ్గులారీల రాకపొకల వల్ల లంకెలపాలెం, పరవాడ, ఉటగెడ్డ తదితర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందలుకు గురి అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.మాణిక్యం, జనసేనసేవాధళ్ సభ్యులు మోటూరు సన్యాశినాయుడు, కాంగ్రెసు నాయకులు రామయ్యనాయుడు, వైసిపినాయకులు బొద్దపుచిన్నారావు, గనిశెట్టి సత్యనారాయణ, వి.శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.

**వేలం ప్రకటన**
**మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S 196/06 EP 79/13**
**Between :**
**శ్రీ శిరువూరి అప్పల నరసింహరాజు** ...డిక్రీ హోల్డరు
**and**
**శ్రీ పూసపాటి వరహాలరాజు వగైరాలు** ...జడ్జిమెంటు డెబిటార్స్

పై నెంబరు అమలులో శ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో **తే 22-01-2018దీన** యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని **ఉదయం 10.30 ని॥ నుండి సా॥ 5గంటల లోపు** వేలం జరుపబడును. వేలంలో పాల్గొనదలచిన వారు పై కోర్టులో పై తేదీన హాజరు అయి వేలం పాటలో పాల్గొనవలసిందిగా ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది. వివరములకు పై కోర్టు అమీను గారిని గాని, డిక్రీ హోల్డరు అడ్వకేటు వారిని గాని సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది.
షెడ్యూలు :
Dry land situated in the village of Devarapodilam, Cheepurupalli Mandal, Vizianagaram District, consisting of 2 items with the following description:-
**Item No.1** : Old Survey No.25/8, New Survey No.105/2 full extent Ac.1.85 cents (0.740 Hec.) and as the survey number is full extent, no boundaries are furnished.
**Item No.2** : Old Survey No.95/8, New Survey No.Rs No.126/6 full Extent Ac.2.20 cents(0.880 Hec.) and as the survey No. is full estent, no boundatires are furnished. Total Extent: Ac.4.05 cents.
**Amin Value :-**
**1st item Value :2,77,500/-**
**2nd Item Value : 3,37,000/-**
**DHR Value : 2,00,000/-**
**Ch.Chandrasekhara Rao**
డిక్రీ హోల్డరు తరపున అడ్వకేట్

**IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**OS 812/2017**
**Between:**
**Katchala Rama Devi, W/o.K.Rama Krishna** ...Plaintiff
**And:**
**Adigarla Sanyasi Naidu & 3 Others** ...Defendants
**To,**
**Defendant No.3 : Adigarla Eswara Rao, S/o.Adigarla Sanyasi Naidu, Hindu, aged about 30 years, residing at Patha Kovvada Village, Padmanabam Mandalam, Visakhapatnam District.**
**Defendant No.4 : Adigarla Thrimurthulu,S/o.Adigarla Sanyasi Naidu, Hindu, aged about 25 years, residing at Patha Kovvada Village, Padmanabam Mandalam, Visakhapatnam District.**
**NOTICE**
Please take notice that the above matter stands posted to **29-01-2018** for your appearance before the above court if you fail to appear on that day, the above case will be decided in your absence.
**N.Nageswara Rao**
**S.Satish Babu**
**Advocates,**
**Visakhapatnam.**
**Cell No:9246615194**

**మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**OS 303/1999 in I.A 627/2012**
**Between:**
**వీసం వీర వెంకట సత్యసాయి వర ప్రసాద్** ...పిటిషనరు/వాది
**మరియు**
**యల్లపు పర్వత వర్ధనమ్మ వగైరా** ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
**టు,**
**14వ రెస్పాండెంట్ : శరగడం రోజా,**
**W/o. వీర వెంకట రమణ,**
**మసీదు సెంటర్,**
**రైల్వే న్యూకాలనీ,**
**విశాఖపట్నం.**

పై నెంబరు పిటిషనులో మీరు 14వ రెస్పాండెంట్ అయినందున మీకు నోటీసు నిమిత్తము **తేది:08-01-2018**కి వాయిదా అయి వున్నది. కావున సదరు దినమున అనగా **తేది:08-01-2018న ఉదయం గం॥10.30 ని॥** మీరు స్వయముగా కాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలయును. అట్లు కాని యెడల మీ పరోక్షమందు పై నెంబరు పిటీషనును పరిహరించడమగునని యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది.
యలమంచిలి,
తేది:02-01-2018
**రాజాన గోవిందరావు**
**అడ్వకేటు,**
**యలమంచిలి**
**సెల్ నెం.9848460118**

**మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**OS 294/1999 IA 206/2013 in IA 626/2012**
**Between:**
**వీసం రమణమ్మ** ...పిటిషనరు/వాది
**మరియు**
**యల్లపు పర్వత వర్ధనమ్మ వగైరా** ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
**టు,**
**2వ రెస్పాండెంట్ : యల్లపు కొండయ్యనాయుడు**
**S/o. (లేటు) మాణిక్యము నాయుడు,**
**దార్లపూడి (గ్రామము), S.రాయవరం మండలం,**
**విశాఖపట్నం జిల్లా.**
**7వ రెస్పాండెంట్: యల్లపు శోభారాణి D/o. (లేటు) మాణిక్యము,**
**గవరపేట, యలమంచిలి, విశాఖపట్నం జిల్లా.**

పై నెంబరు పిటిషనులో మీరు 2,7వ రెస్పాండెంట్లు అయినందున మీకు నోటీసు నిమిత్తము **తేది:09-01-2018**కి వాయిదా అయి వున్నది. కావున సదరు దినమున అనగా **తేది:09-01-2018న ఉదయం గం॥10.30 ని॥** మీరు స్వయముగా కాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలయును. అట్లు కాని యెడల మీ పరోక్షమందు పై నెంబరు పిటీషనును పరిహరించడమగునని యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది.
యలమంచిలి,
తేది:02-01-2018
**రాజాన గోవిందరావు**
**అడ్వకేటు,**
**యలమంచిలి**
**సెల్ నెం.9848460118**

**మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**OS 294/1999 IA 626/2012**
**Between:**
**వీసం రమణమ్మ** ...పిటిషనరు/వాది
**మరియు**
**యల్లపు పర్వత వర్ధనమ్మ వగైరా** ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
**టు,**
**2వ రెస్పాండెంట్ : యల్లపు కొండయ్యనాయుడు**
**S/o. (లేటు) మాణిక్యము నాయుడు,**
**దార్లపూడి (గ్రామము), S.రాయవరం మండలం,**
**విశాఖపట్నం జిల్లా.**
**7వ రెస్పాండెంట్: యల్లపు శోభారాణి D/o. (లేటు) మాణిక్యము,**
**గవరపేట, యలమంచిలి, విశాఖపట్నం జిల్లా.**

పై నెంబరు పిటిషనులో మీరు 2,7వ రెస్పాండెంట్లు అయినందున మీకు నోటీసు నిమిత్తము **తేది:09-01-2018**కి వాయిదా అయి వున్నది. కావున సదరు దినమున అనగా **తేది:09-01-2018న ఉదయం గం॥10.30 ని॥** మీరు స్వయముగా కాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలయును. అట్లు కాని యెడల మీ పరోక్షమందు పై నెంబరు పిటీషనును పరిహరించడమగునని యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది.
యలమంచిలి,
తేది:02-01-2018
**రాజాన గోవిందరావు**
**అడ్వకేటు,**
**యలమంచిలి**
**సెల్ నెం.9848460118**

# యువతరంగ్ వేడుకలు

## 6. 7 తేదీలలో నిర్వహణ

### విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల సీఈవో కె. పవన్ కృష్ణ




విశాఖపట్నం : ఇంజనీరింగ్ విద్యార్థుల్లోని ప్రజ్ఞా, పాటవాలను వెలికితీసేందుకు యువ తరంగ్ వేడుకను ఈ నెల 6, 7 తేదీల్లో తమ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించ నున్నట్లు విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలల సిఈవో కొసరా పవన్ కృష్ణ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన యువతరంగ్ పోస్టర్‌ను ఆవిష్కరించిటవ, విరాలను వెల్లడించారు. యువతరంగ్‌లో ఫిల్మ్‌మేకింగ్, డ్రామా, ఫొటోగ్రఫీ, సంగీతం, డ్యాన్స్, పెయింటింగ్, మైక్రో ఆర్ట్ వంటి వాటితో పాటు పలు క్రీడాంశాల్లో పోటీలు జరుగతాయన్నారు. వీటికి అన్ని కళాశాలల నుంచి విద్యార్థులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఐదు లక్షల రూపాయలకు పైగా విలువచేసే బహుమతులను అందిస్తామన్నారు. అదేవిధంగా 7వ తేదీన ఉదయం పూర్వ విద్యార్థుల సమావేశం జరుగుతుందని తెలిపారు. వ్యాపారం, విద్య, క్రీడలు, సామాజిక సేవా రంగాలు, రాజకీయ రంగాల్లో రాణిస్తున్న విజ్ఞాన్ పూర్వ విద్యార్థుల్లో అత్యుత్తమమైన వారికి ఈ సందర్భంగా అవార్డులిస్తామని చెప్పారు. దీనికి విడిగా లక్ష రూపాయల విలువైన మభుమతులు కేటాయించామని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే యువతరంగ్ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేందుకు దేశసేవ, సమాజ సేవ చేస్తున్న వారికి క్రీడల్లో రాణిస్తున్న ప్రముఖులను సత్కరిస్తామన్నారు. యువ తరంగ్‌కు తెలుగు చిత్ర పరిశ్రమలోని ప్రముఖులతో పాటు, యువసింగర్స్ గీతా మాధురి, ధనుంజయ్ జానకీరావు, తదితరులు విచ్చేస్తారన్నారు. యువతరంగ్‌కు సుమారు 25 వేల మంది విద్యార్థులు హాజరవుతారాన్నారు.

# దంతవైద్యుల దాతృత్వంతో విద్యార్థుల ఆనందం




పాఠశాలకు చెక్కులు అందిస్తున్న అడ్డాల సత్యన్నారాయణ బృందం

కాకినాడ : ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడిఎ) సభ్యులు స్థానిక పగోడా స్కూల్‌లో విద్యనుఅభ్యసిస్తున్న విద్యార్థులకు అందించిన ధాతృత్వాన్ని చూసి పిల్లలతోపాటు పాఠశాల యాజమాన్యం ఎంతో ఆనందిచారు. ఉచిత దంతవైద్య శిభిరాన్ని నిర్వహించేందుకు వెళ్ళిన ఐడిఎ సభ్యులబృందం ముందు పిల్లలు తమ ప్రావీణ్యతను చాటుకోవడమేకాక దాని అవసరమైన మౌళిక సదుపాయాలు విజ్ఞప్తిని ఆచరణలోపెట్టి దంతవైద్యుల ధాతృత్వాన్ని చాటుకున్నారు. సీనియర్ దంతవైద్యులు డా. రావు, డా. జమ్మి శిరీష, అసోసియేషన్ ఉపాధ్యాక్షులు డా. అడ్డాల సత్యన్నారాయణ ముగ్గురు కలిసి 12వేలరూ॥ల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అందజేసారు. ఈ మొత్తంతో పాఠశాలలో బల్లలను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. విద్యార్థులలో కళలను గుర్తించి అసోసియేషన్ అధ్యక్షులు డా. రఘురామ్ ప్రత్యేక డ్రమ్స్‌ను బహూకరించారు. కార్యదర్శి రవిచంద్ ప్రెసిడెంట్ పొట్లూరి శిరీష, సభ్యులు చైతన్య, దీప్తి, అమృత, అజయ్ కుమార్, రమ్య, శ్రీనివాస్, పద్మావతి, స్వర్ణరాజ్, కృష్ణమోహన్, మోనిక, త్మన్మయితోపాటు వార్డు కార్పొరేటర్ సాలగ్రామ లక్ష్మిప్రసన్న పాల్గొన్నారు. డా. రఘురామ్ మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులు సహకారంతో దంతవైద్య శిభిరాలు భారీఎత్తున గత 45రోజులలో నిర్వహించడం జరిగిందని ఆ సమయంలో వివిధ పాఠశాల టీచర్స్ చేసిన విజ్ఞప్తి సమంజసంగా ఉండడంతో వాటి ఆచరణకు నడుంకట్టామన్నారు. పగోడా పాఠశాలకు మరిన్ని సౌకర్యాల ఏర్పాటుకు తప్పక సహకరిస్తామని చెప్పారు. సీనియర్ డెంటిస్ట్ డా. రావు మాట్లాడుతూ సమాజ సేవ ద్వారా పొందే ఆనందం విలువ కట్టలేనిదని వృత్తిరీత్యా ఇటు వంటి సేవా కార్యక్రమాలు ఎంతో రిలీఫ్ కలిగిస్తుందన్నారు.

సంపాదనలో కొంతశాతం సేవా కార్యక్రమాల నిర్వహణకు వెచ్చిండంద్వారా వృత్తికి న్యాయం చేసినవారమవుతామని ప్రభోదించారు. యువ దంత వైద్యులు కూడా సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

### ఆదర్శ నగరంగా

# కాకినాడను తీర్చిదిద్దుతాం

### - ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరావు

పెదపూడి: రాష్ట్రంలో ప్రజాసమస్యలు లేని ఆదర్శ నగరంగా కాకినాడను తీర్చిదిద్దుతామని జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరావు తెలిపారు 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా 5వ డివిజన్ పేర్రాజుపేటలోని కెఎస్ ఎం నగరపాలక ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన జన్మభూమి మా ఊరు వార్డు సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేనివారికి కార్డులు ఇచ్చామని కాకినాడ సిటీ నియోజకవర్గ పరిధిలో 78వేల రేషన్ కార్డులు ఉన్నాయని నెలకు 2కోట్ల 95లక్షల 85వేల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు డ్వాక్రా మహిళలకు ప్రతీ ఒక్కరికి 10వేల రూపాయలు చొప్పున అందచేస్తుందని ఇప్పటి వరకు ఆరు వేల రూపాయలు చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రన్న భీమా పథకం ప్రవేశ పెట్టి 15రూపాయలు లబ్ధిదారుడు చెల్లిస్తే 165రూ ప్రభుత్వం చెల్లిస్తుందని మన నగరంలో లక్షా 3వేల 500ల మంది భీమా చేయించుకున్నారన్నారు ప్రమాదంలో చనిపోతే 5లక్షలు సాధారణ మరణానికి 2లక్షలు ఆ కుటుంబానికి ప్రమాద భీమగా చెల్లిస్తుందన్నారు కాకినాడ నగరంలో 220 ఎల్ఇడి లైట్లు వేశామని 658 కుళాయిలు ఉన్నాయని కొత్తగా 82 కుళాయి కనెక్షన్లు ఇచ్చామని తెల్ల రేషన్ కార్డు గల వారికి 200రూపాయలకే కుళాయి కనెక్షన్ ఇచ్చామని అన్నారు ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ సుంకర పావని పాల్గొని మాట్లాడుతూ200 రూపాయల పించెను 1000కు పెంచారని తద్వారా చాలామంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆమె చెప్పారు ఈ కార్యక్రమంలో5వ డివిజన్ కార్పోరేటర్ నల్లిబిల్లి సుజాత, తహసీల్దార్ బాలసుబ్రహ్మణ్యం హౌసింగ్, తదితర శాఖ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుని ఆత్మహత్య

యానాం : స్థానిక బెజవాడవారి వీధిలో ఉంటున్న చెన్నైకు చెందిన ఎస్ సర్వణ్‌కుమార్ (24) ప్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ వి. శివకుమార్ తెలిపారు. మంగళవారం 1 గంట సమయంలో బెజవాడ వారి వీధిలో ఆకుల వెంకటేశ్వర రావు ఇంటిలో నాల్గురు యువకులు అద్దెకు ఉంటున్నారు. స్థానిక విష్ణులాయవీధి స్కిల్స్ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్‌లో ఆరు నెలలుగా పనిచేస్తున్నాడు. మంగళవారం విధులకు రాకపోవడంతో మునగల రవిద్రరెడ్డి పోలీసులకు ఫిర్యాదుచేయడంతో ఇంటికివెళ్ళి పరిశీలించగా ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఉండటంతో పోలీసులు యానాం ప్రభుత్వం ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. ఘటన వివరాలను మృతుని కుటుంబ సభ్యులకు తెలియపర్చామన్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నామన్నారు.



మాతృ వియోగం పొందిన చోడవరం శాసన సభ్యులు కె.ఎస్.ఎన్.ఎస్.రాజును వారి స్వగృహంలో పరామర్శించిన జిల్లా కలెక్టరు ప్రవీణ్ కుమార్.

## చొప్పెల్లలో సంక్రాంతి సంబరాలు ప్రారంభం

ఆలమూరు : మండల పరిధి చొప్పెల్లలో గ్రామపంచాయితీల ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 10వతేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలలో భాగం మంగళవారం సర్పంచ్ మెర్ల సత్యవతి ముగ్గుల పోటీలతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు మరుగున పడకుండా నేటి యువతరానికి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ప్రతిష్టాత్మకంగా ఈ సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పెల్ల నీటి సంఘం అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి, ఉపసర్పంచ్ అనుసూరి ఆంజనేయులు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీలు గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అన్నాభిషేకంలో

## 3000 మందికి అన్నసంతర్పణ

ఆలమూరు : మండల కేంద్రం, ఆలమూరులో వేంచేసియున్న శ్రీ పార్వతీ సమేత శ్రీ విక్రమభట్టీశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం జరిగిన అన్నాభిషేకం సందర్భంగా నిర్వహించిన అన్న సంతర్పణలో 3000 మంది భక్తులు పాల్గొన్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల సత్యవర్ధనరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిడిపి యువనాయకుడు బండారు సందీప్, ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ వైట్ల సత్యనారాయణ (జొన్నాడ అబ్బు) మాజీ ట్రస్ట్ ఛైర్మన్‌లు ఈదల రాంబాబు, ఆచంట శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్, గ్రామస్తులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పానుగంటి కవితల పోటీకీ కవితలకు ఆహ్వానం

యానాం : మార్చి 21న అంతర్జాతీయ కవితాదినోత్సవాన్ని పురస్కరించుకొని కవిసంధ్య కవిత్వ పత్రిక కవిసంధ్య పానుగంటి కవితల పోటీలకు కవితలను ఆహ్వానిస్తున్నట్లు కవి సంధ్యా అధ్యక్షుడు డాక్టర్ కర్రి సంధ్యీవరావు (శిఖామణి)పిలుపునిచ్చారు. ఈ పోటీలలో పాల్గొనడానికి కవుల ఎంట్రీ ఫీజుగా రూ. 200 మనియార్డురు లేదా బ్యాంకుల ద్వారా నేరుగా చెల్లించవచ్చన్నారు. ఎంట్రీ ఫీజు చెల్లించిన వివరాలను కవితలతతోపాటు జతపర్చాలన్నారు. ఆధునికమైన భాష, అభి వ్యక్తితోపాటు సామాజిక అంశాలపై వ్రాసిన రచనా, కవితలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. మొదటి బహుమతి రూ. 3000, ద్వితీయ రూ. 2000, తృతీయ బహుమతి రూ. 1000 మరియు ఐదు మంచి కవితలకు రూ. 500 చొప్పున ప్రోత్సాహక బహుమతుల ఉంటయాన్నారు. ఒక ఎంట్రీకి ఒక కవిత మత్రామే పంపాలపిన కవి పేరు చిరునామ హామీపత్రంపై మాత్రమే పేర్కొలన్నారు. కవితలను కేవలం పోస్టు, కొరియర్ ద్వారా మాత్రమే పంపాలన్నారు. ఇ మెయిల్, వాటప్స్ ద్వారా పంపిన కవితలు పరిశీలించబడవన్నారు. బహుమతులు పొందిన కవులకు కవిసంధ్యా పత్రిక ఒక సంవత్సరం పంపబడుతుందన్నారు. కవితలు పంపవలసిన చివరితేది 2018 ఫిబ్రవరి 20 తేదీలోగా దాట్ల దేవదానరాజు, జిక్రియ నగర్, యానాం, మిగిలిన వివరాలకు 9440105987 సంప్రదించాలన్నారు.

### ఉచిత బియ్యం

## వెంటనే సరఫరాచేయాలి

### లేకుంటే ఆందోళన

యానాం: నియోజకవర్గంలోని అన్ని రేషన్‌కార్డుల లబ్ధిదారులకు ఉచిత రేషన్ బియ్యం సరఫరాను తక్షణం అమలుచేయాలని లేకుంటే భారీ ఆందోళనకు దిగుతామని రేషన్‌కార్డుల లబ్ధిదారులు హెచ్చరించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి వైఖరి వలన బియ్యం సరఫరా నిలిచిపోతుందంటూ పుదుచ్చేరి ప్రభుత్వం ప్రకటనలు జారీచేస్తుందని ఇందులో ఉన్న సమస్యలు పరిష్కరించవలసిన బాధ్యత ఇరువురుపైన ఉందని దానికి అర్హులైన పేదలను బలిచేయడం ఎంతవరకు సమంజసం అని లబ్ధిదారుల ప్రశ్నిస్తున్నారు. అర్హతలేనివారికి రేషన్‌బియ్యం నిలిపివేసి అర్హులకు నిలిపివేసిన ప్రతినెలకు సుమారు ఆరునెలలకు రేషన్ బియ్యం సరఫరా చేయాలని లబ్ధిదారుల డిమాండ్ చేశారు. కాలయాపన చేయడం వలన బియ్యం పథకం నిర్వీర్యం అయ్యేప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు పంపిణీలో మార్పుచేయవలసి ఉంటే ఇన్ని నెలలు జాప్యం చేయడం తగదన్నారు. వారం రోజులలోగా నిలిచి పోయిన ప్రతినెలకు బియ్యం సరఫరా చేయాలని లేదంటే భారీ ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని నియెజకప్రజలు హెచ్చరించారు. గవర్నర్‌కిరణ్ బేడి, పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి, నారాయణ సామిలు సరఫరాను తక్షణం అమలుచేసాలే చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేశారు.

### పార్వతీపురం ఎఎస్పీగా

# అమిత్ బర్ధర్ సేవలు ప్రశంసనీయం

### విజయనగరం జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్




విజయనగరం : జిల్లా పార్వతీపురం సబ్ డివిజన్ ఎఎస్పీగా పనిచేసి విశాఖపట్నం జిల్లా పాడేరు సబ్ డివిజన్క ఎఎస్పీగా బదిలీ అయిన అమిత్ బర్ధర్‌ను ఎస్పీ నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్వతీపురంలో తక్కువకాలం పనిచేసినప్పటికీ తనకుంటూ ఒక ప్రత్యేక ముద్రను అమిత్ బర్ధర్ సాధించారన్నారు. పాడేరు ఎఎస్పీగా మరింత సమర్ధవంతంగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. జిల్లా ఎస్పీ జి. పాలరాజు మాట్లాడుతూ పార్వతీపురంలో అమిత్ చాలా సమర్థవంతంగా పనిచేశారన్నారు. చట్టాన్ని ఎంతవరకు ఉపయోగించాలో అంతవరకు మాత్రమే ఉపయోగించేవారన్నారు. పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి లక్ష్మీషా మాట్లాడుతూ పోలీసులు గిరిజన ప్రాంతాల్లో చాలా మంచి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఎఎస్పీగా చాలా మంచి కార్యక్రమాలు ఐటిడిఎ పరిధిలో చేపట్టారని ఆయన కృషిని కొనియాడారు. అనంతరం అమిత్ బర్ధర్‌ను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా అమిత్ బర్ధర్ మాట్లాడుతూ తాను పార్వతీపురం ఎఎస్పీగా పనిచేయు కాలంలో జిల్లా ఎస్పీ, ఇతర పోలీసు అధికారులు సహకరించారన్నారు. తక్కువకాలంలో చాలా విషయాలు తెలుసుకోగలిగానన్నారు. అందుకు ప్రతీఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒఎస్‌డి విక్రాంత్ పాటిల్, అదనపు ఎస్పీ అట్టాడ వెంకటరమణ, పార్వతీపురం ఎఎస్పీ దీపికా పాటిల్, పలువురు డిఎస్పీలు, సిఐలు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

# రోటరీ సేవలు సమాజానికి వరం

### - ఆంజనేయమూర్తి



ఆంజనేయమూర్తిని సత్కరిస్తున్న రోటరీ సభ్యుల బృందం

కాకినాడ : రోటరీ క్లబ్ కాకినాడ ఏర్పాటుచేసి 75 సం॥ వార్షికోత్సవ సందర్భంగా పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సీనియర్ ఆడిటర్ కె.వి.ఎస్. ఆంజనేయ మూర్తి 75వ జన్మదినోత్సవం పురస్క రించుకొని స్థానిక రోటరీ క్లబ్‌లో భారీస్థాయిలో వేడకలను క్లబ్ అధ్యక్షులు చోడవరపు మూర్తి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. సన్మానానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ ఆంజనేయ మూర్తి మాట్లాడుతూ పిఠాపురం మహారాజా నేతృత్వంలో ఏర్పడిన కాకినాడ రోటరీ క్లబ్ అనేక నూతన క్లబ్‌ల ఆవిర్భావానికి వేదిక అవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజసేవకి ఎప్పటికప్పుడు రోటరీ సభ్యులు అంకితమవ్వడం ఎంతో ఆనందం కలిగిస్తోందని రోటరీ డిస్ట్రిక్ట్‌లో కాకినాడ రోటరీ క్లబ్‌కు ప్రెత్యేక స్థానం ఉందని చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ వాకచర్ల సూర్యం, రోటరీ గవర్నర్ ఎలక్ట్ వీరభద్రారెడ్డి (బాబి), జి.కె. శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రసంగిస్తూ ఆంజనేయ మూర్తి ఆధ్వర్యంలో రోటరీ సేవా ప్రపంచంలోకి వచ్చిన తమందరికి ఎంతో మేలు చేకూరిందని దానిద్వారా సమాజానికి సేవలు అందించాలన్న భావనకు అంకితమయ్యామని చెప్పారు.

కార్యక్రమంలో రోటరీ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు ఉదయభాను, రోటరీ స్మార్ట్‌సిటీ అధ్యక్షులు వాకచర్ల రవి, కురెళ్ళ సూర్యనారాయణ, గ్రంధి రాజా, రోటరీ సెంట్రల్ పూర్వాధ్యక్షులు వై. వెంకటేష్‌తోపాటు పలువురు ఆంజనేయమూర్తిని ఘనంగా సత్కరించారు.

# ఆలమూరులో జన్మభూమి కార్యక్రమాలు ప్రారంభం





ఆలమూరు : ఆలమూరు మండలంలో మంగళవారం గుమ్మిలేరులో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ఎ.ఎమ్.సి. ఛైర్మన్ ఈదల సత్యనారాయణచౌదరి (నల్లబాబు) ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుడుపూడి మంగాయమ్మ అధ్యక్షతన గ్రామ సభలు ప్రారంభించారు. అలాగే మధ్యాహ్నం మోదుకూరులో సర్పంచ్ బిట్టా వనమయ్య అధ్యక్షతన గ్రామసభ జరుగగా ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజల నుండి వచ్చిన పలు దరఖాస్తులు స్వీకరించగా మంజూరు అయిన రేషనుకార్డులు, ఫించన్లును లబ్దిదారులకు అందజేసారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఎమ్.వి.వి.నాగభూషణం, ఎంపిడిఓ నాతి బుజ్జి, తహశీల్దార్ కె.పద్మావతి, ఈఓపిఆర్‌డి పి.బొజిరాజు, ఏఓ కె.వి.ఎన్.రమేష్‌కుమార్, వివిధశాఖల అధికార్లు, ఎంపిటిసిలు, జన్మ భూమి కమిటీ సభ్యులు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిత్రభాను

# 58ఏళ్ల వయసులో సిక్స్ ప్యాక్




'శివ' భారతీయ సినిమాలకు ఓ కొత్త చూపునిచ్చిన సినిమా. అప్పటిదాకా ఒకే రకం స్క్రీన్ ప్లే, పిక్చరైజేషన్‌కు అలవాటుపడ్డ సినీ జనాలకు శివ స్లో పాయిజన్ లా ఎక్కింది. ఇలాంటి కథలు కూడా తెరకెక్కించవచ్చా? అన్న ఆలోచన రేకెత్తించింది. అలా శివ ప్రస్థానం ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఒక మైలురాయిగా నిలిచిపోయింది. అందుకే నాగ్-వర్మ కాంబినేషన్ రిపీట్ అవుతుందంటే మళ్లీ అలాంటి అంచనాలే వెంటాడుతున్నాయి. సినిమాల్లో కొన్ని కాంబినేషన్స్ పట్ల ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందులో నాగ్-వర్మ కాంబినేషన్ మరింత స్పెషల్. 28ఏళ్ల క్రితం 'శివ'తో వీరిద్దరు చేసిన మ్యాజిక్ ప్రేక్షకులు ఇప్పటికీ మరిచిపోలేదు. కాబట్టే.. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న కొత్త సినిమా కోసం అంతే ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. నాగ్ అంటే వర్మకూ స్పెషలే..: వర్మకు నాగ్ అంటే ముందు నుంచి స్పెషల్ ఇంటెన్షన్ అనే చెప్పాలి. ఆయన ఎవరిని గౌరవించినా.. గౌరవించకపోయినా నాగ్‌ను మాత్రం ఎప్పుడూ పల్లెత్తు మాట అనడు. పైగా సందర్భం వచ్చిన ప్రతీసారి ఆయనపై ప్రత్యేకంగా ప్రేమ చాటుకుంటూనే ఉంటాడు. కొత్త లుక్: నాగ్‌ను ఈసారి మరో కొత్త లుక్ లో ప్రెజెంట్ చేయడానికి వర్మ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన నాగ్ ఫస్ట్ లుక్ కు మంచి స్పందన రాగా.. ఇప్పుడు మరో లుక్ కూడా హల్ చల్ చేస్తోంది. నాగ్ సిక్స్ ప్యాక్ లో కనిపిస్తున్న ఫొటో ఒకటి బయటకు రావడంతో.. వర్మ సినిమాలో ఇలాగే కనిపించబోతున్నారన్న టాక్ వినిపిస్తోంది. నిజమేనా?..: 2017సంవత్సరంలో తన జీవితంలో చోటు చేసుకున్న మరిచిపోలేని సంఘటనలను సోషల్ మీడియా పోస్టు చేశారు నాగ్. పోస్టు రూపంలో అనేక ఫొటోలను కలగలిపి పెట్టారు. అందులో నాగ్ షర్ట్ లేకుండా.. సిక్స్ ప్యాక్‌తో ఉన్న ఫొటో ఒకటి ఉంది. దీంతో ఈ ఫొటో వర్మ సినిమాకు సంబంధించిందే అన్న ప్రచారం మొదలైంది. 58ఏళ్ల వయసులో నాగ్ ఇంత ఫిట్‌గా కనిపిస్తుండటంతో ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు అభిమానులు.



## అనుష్కతో ఎఫైర్?..

### ఆ కోరిక బయటపెట్టిన ప్రభాస్

కటౌట్ చూసి కొన్ని కొన్ని నమ్మేయాలి డూడ్..' ప్రభాస్ పాపులర్ డైలాగుల్లో ఇదీ ఒకటి. కానీ కొన్ని విషయాలపై స్వయంగా ప్రభాసే వివరణ ఇచ్చినా.. నమ్మడం లేదు సరికదా!.. గాసిప్స్ పుట్టుకొస్తూనే ఉన్నాయి. అందులో అనుష్కతో ఎఫైర్ ప్రధానమైనది. ప్రముఖ మ్యాగజైన్ జీక్యూ ఇండియాలో ఇలాంటి చాలా విషయాలపై ప్రభాస్ స్పందించారు.. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే.. ఒకే హీరోయిన్‌తో అనేక సినిమాల్లో చేసినప్పుడు.. ఇద్దరి మధ్య ఎఫైర్ గురించి వార్తలు రావడం సహజమే. అనుష్కకు నాకు కూడా అదే జరిగింది. కానీ నేను అనుష్క ఇప్పటికీ ఎప్పటికీ మంచి స్నేహితులం మాత్రమే. పొగరుగా ప్రవర్తిస్తే.. బాహుబలి సినిమాతో వరల్డ్ వైడ్ ఫేమ్ వచ్చింది కదా అని.. విజయాన్ని తలకెక్కించుకోను. ఇండస్ట్రీలో నాకు ఎంతోమంది మంచి స్నేహితులు ఉన్నారు. ఎంత మంచి స్నేహితులంటే.. నేను పొగరుగా ప్రవర్తిస్తే నా తలపై మొట్టికాయలు పడుతాయంతే. సాహో తర్వాత.. హిందీలో: నేను హిందీ సినిమాల్లో నటిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చాలా కాలంగా నేను హైదరాబాద్ లోనే నివసిస్తున్నా. ఇక్కడ 60 శాతం మంది హిందీలోనే మాట్లాడతారు. నేనూ హిందీ సినిమాలు బాగా చూస్తాను. చెప్పాలంటే మూడేళ్ల క్రితమే ఓ హిందీ సినిమాకు ఓకే చేశాను. లవ్ స్టోరీతో ఆ చిత్రం రాబోతోంది. 'సాహో' తర్వాత నిర్మొహమాటంగా..: నాకు బాలీవుడ్‌లో కరణ్ జోహార్ మంచి స్నేహితుడు. నాకేం కావాలన్నా అతన్నే నిర్మొహమాటంగా అడుగుతాను. 'బాహుబలి' సినిమా సమయంలో చాలా హెల్ప్ చేశారు. 'సూపర్ స్టార్' కోరిక బయటపెట్టేశాడు..: ఏదైనా ఒక పాత్రతో ఓ హీరోకు మంచి గుర్తింపు వచ్చిందంటే.. తన తర్వాతి సినిమాల్లోనూ అలాంటి పాత్రనే కోరుకుంటారు. వేరే పాత్రలు చేస్తే ఫ్లాప్ అవుతుందనుకుంటారు. కానీ అందులో లాజిక్ లేదు. స్క్రిప్ట్ బాగాలేకపోతే సినిమా ఆడదు. స్క్రిప్ట్ సరిగా లేక సినిమా ఆడకపోయినా.. హీరోనే సరిగా నటించలేదంటారు. అది సరికాదు. బాహుబలి తర్వాత ప్రభాస్ సూపర్ స్టార్ అయిపోయాడంటున్నారు. కానీ నేను మాత్రం ఏదో ఒకరోజు సూపర్ స్టార్ అవాలని కోరుకుంటున్నాను. ఒకప్పుడు బస్సులో వెళ్లిన రోజులు..: స్టార్ కిడ్స్‌కి సులువుగా అవకాశాలు దొరుకుతాయన్న ప్రచారం ఉంది. వారికి ఎలాంటి ఆర్థిక సమస్యలు ఉండవు అని చెబుతారు. మా నాన్న సక్సెస్ ఫుల్ నిర్మాత.. అయినా నా కాలేజీ రోజుల్లో నేను బస్సులో వెళ్లేవాడిని. అప్పుడు నన్ను చూసి కొంతమంది 'అతను పెద్దింటి కుటుంబం నుంచి వచ్చాడు' అంటుండేవారు. అలాంటి సంఘటనలే జీవితంలో నన్ను కష్టపడేలా చేశాయి.-ప్రభాస్

## 'సూర్య'పై కీర్తి సురేష్ ఇంట్రెస్టింగ్..



వెండితెరకు పరిచయమైన అనతికాలంలోనే హీరోయిన్‌గా మంచి గుర్తింపును తెచ్చుకుంది కీర్తి సురేష్. ఏరి కోరి మరీ మహానటి లాంటి సినిమా కీర్తిని వరించడం ఆమె కెరీర్ గ్రాఫ్‌ను అమాంతం పెంచేసింది. తనదైన అందం, అభినయంతో అటు తమిళంలోనూ, ఇటు తెలుగులోనూ రాణిస్తున్న కీర్తి.. ఇప్పుడు మరో సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది.. కీర్తి సురేష్-సూర్య జోడీగా నటించిన 'తానా సేంద కూట్టం' ఈ సంక్రాంతి విడుదలకు సిద్దమైంది. తెలుగులో ఈ సినిమా 'గ్యాంగ్' టైటిల్ తో రానుంది. స్టూడియోగ్రీన్ బ్యానరుపై కేజీ జ్ఞానవేల్‌రాజా ఈ చిత్రాన్ని నిర్మించారు. విడుదలకు సిద్దమైన తరుణంలో.. సినిమాలో తన పాత్ర గురించి వివరించారు కీర్తి సురేష్. పేరు లేని పాత్ర: సినిమాలో తాను బ్రాహ్మణ అమ్మాయి పాత్రలో నటించినట్లు కీర్తి సురేష్ చెప్పారు. అయితే ఈ పాత్రకు సినిమాలో పేరే ఉండదన్నారు. దర్శకుడు విఘ్నేశ్ శివన్ చెప్పిన కథ నచ్చడంతోనే సినిమాకు కమిట్ అయినట్లు చెప్పారు. చదువుకునే రోజుల్లో..: 'సూర్య తండ్రి శివకుమార్‌కు జోడీగా మా అమ్మ మూడు సినిమాల్లో నటించారు. చదువుకునేటప్పుడు ఏదో ఒకరోజు తప్పకుండా సూర్యతో కలసి ఓ సినిమాలో నటిస్తానని నా స్నేహితులకు చెప్పేదాన్ని. ఆ కల ఈ రోజు నిజం కావడం ఆనందంగా ఉంది.' అన్నారు కీర్తి సురేష్. సూర్య సున్నితమైన వ్యక్తి: ఆన్ స్క్రీన్ సూర్యకు, ఆఫ్ స్క్రీన్ సూర్యకు చాలా తేడా ఉందంటోంది కీర్తి. ఆయన చాలా సున్నితమైన వ్యక్తి అని, ఎక్కువగా మాట్లాడరని చెబుతున్నారు. ఇకపోతే ఈ సినిమాలో హాస్య నటుడు సెంథిల్‌తో నటించడం మరచిపోలేని అనుభవం అన్నారు.

## రాజమౌళి గారూ.. ఏదో ఒకటే ఫాలో అవ్వండి





ప్రముఖ తెలుగు దర్శకుడు, 'బాహుబలి' సినిమాతో తెలుగు సినిమా ఖ్యాతిని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ప్రతిభాశాలి రాజమౌళి దాదాపు వివాదాలకు దూరంగా ఉంటారు. ఎవరైనా వ్యక్తిని గానీ, ఏదైనా వర్గాన్ని కానీ ఇబ్బంది పెట్టే పనులు అస్సలు చేయరు. అయితే రాజమౌళి తనకు తెలియకుండానే ఒక వర్గం ఆగ్రహానికి గురయ్యాడు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఎదురైన ప్రశ్నకు దర్శకుడు రాజమౌళి స్పందిస్తూ..... తాను నాస్తికుడిని అని చెప్పాడు. అయితే రాజమౌళి ఇలా చెప్పుకోవడాన్ని ప్రముఖ ఇండియన్ హ్యూమనిస్ట్, రేషనలిస్ట్ మరియు హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ బాబు గోగినేని తప్పుబట్టారు. నాస్తికుడిని అని చెప్పుకుంటూ ఆ పనులేంటి? ఇంటర్వ్యూలో తాను నాస్తికుడిని అని చెప్పుకున్న రాజమౌళి ఆ తర్వాత రెండ్రోజులకే చొక్కా విప్పేసి కండువా వేసుకుని ఒక బ్రాహ్మనుడి సంక్షంలో లాంఛనంగా గుడికి వెళ్లారని, రాజమౌళి గుడికి వెళ్లడంపై తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే అలాంటివి చేస్తూ తాను నాస్తికుడిని అని చెప్పుకోవడం తగదని బాబు గోగినేని అన్నారు. రాజమౌళికి దాని అర్థం తెలుసా? నాస్తికుడు అంటే దేవుడు లేడు అని నమ్మేవాడు. ఏ డిక్షనరీలో అయినా దీనికి అదే అర్థం. దేవుడు లేడని నమ్ముతూ బ్రతికే మా లాంటి వారం చాలా మంది ఉన్నాం. వందకోట్ల కంటే ఎక్కువ మంది ఈ ప్రపంచంలో మతం లేకుండా, దేవుడిని నమ్మకుండా బ్రతికే వారు ఉన్నారు. రాజమౌళి నాస్తికుడిని అని చెబుతూ గుడికి వెళ్లడం ఏమిటని బాబు గోగినేని ప్రశ్నించారు. రాజమౌళి లాంటి వారి వల్ల మేము బదనాం అవుతున్నాం నాస్తికులమని చెప్పుకుంటూ ఇలాంటి పనులు చేస్తున్న రాజమౌళి లాంటి వ్యక్తుల వల్ల అసలైన నాస్తికులమైన తాము బదనాం అయ్యే పరిస్థితి నెలకొందని, ఇలాంటి వారి వల్ల తమ లాంటి వారిపై ప్రజల్లో నమ్మకం పోతుందని బాబు గోనినేని తెలిపారు. సిపిఐ నారాయణ లాంటి వారు కూడా గతంలో ఇలానే ప్రవర్తించారని అన్నారు. రాజమౌళి తప్పు చేశాడు, సమాధానం ఇవ్వలేడు మీ వ్యాఖ్యలపై రాజమౌళి స్పందించారా? అనే ప్రశ్నకు బాబు గోగినేని స్పందిస్తూ..... రాజమౌళి నుండి ఆన్సర్ రాలేదు. వారు పెద్ద వారు. నేను వేసిన ప్రశ్న ఆయన వరకు వెళ్లిందో లేదో తెలియదు. ఒక వేళ వెళితే ఆయనకు సమాధానం చెప్పే అవకాశం లేదు. ఎందుకంటే అతడు తప్పు చేశాడు' అన్నారు. మతానికి వ్యతిరేకం కాదు నేను మతానికి వ్యతిరేకం కాదు. ఎవరి నమ్మకాలు వారివి. కానీ నాస్తికుల మని చెప్పుకుంటూ మతాన్ని నమ్మడం, దేవుడిని పూజించడం సరికాదు. రాజమౌళి లాంటి వారు ఏదో ఒకటే పాలో అయితే బావుంటుంది. ఇలా చెప్పేది ఒకటి... చేసేది మరొకటి అన్నచందంగా ఉండకూడదు అని బాబు గోగినేని అభిప్రాయ పడ్డారు.

## అల్లు అర్జున్‌లో కొత్త యాంగిల్ పక్కా



పట్టరాని కోపం.. నిగ్రహించుకోలేనంత ఆవేశం.. దేశం కోసం ఎంతకైనా సిద్ధమన్న తెగింపు.. ఇవన్నీ ఒకే క్యారెక్టర్‌లో ఫ్రేమ్ అయితే ఎలా ఉంటుందో.. నా పేరు సూర్యలో అల్లు అర్జున్ పాత్ర అలా ఉండబోతుంది. హైఓల్టేజ్‌కు పక్కా డెఫినిషన్ ఇచ్చేలా వక్కంతం వంశీ హీరో క్యారెక్టరైజేషన్ తీర్చిదిద్దినట్లు అర్థమవుతోంది. టచ్ చేస్తే చాలు.. ఎక్కడ భగ్గుమంటాడో అన్న లెవల్‌లో అల్లు అర్జున్ హావభావాలు కనిపించాయి. అదొక్కటేనా.. పాత్ర కోసం అల్లు అర్జున్ ఎంతలా కష్టపడ్డాడో ఫస్ట్ ఇంపాక్ట్ లో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సినిమా కోసం అల్లు అర్జున్ నిజంగానే బ్లడ్ పెట్టి పనిచేశాడనడంలో అతిశయోక్తి లేదేమో! టెంపర్‌ను మించిన టెంపర్: యాంగ్రీ యంగ్ మ్యాన్ తరహా పాత్రకు కరెక్ట్ ట్రీట్‌మెంట్ ఇస్తే.. వెండితెరపై అదెంతలా పేలుతుందో గతేడాది వచ్చిన అర్జున్ రెడ్డి నిరూపించింది. ఇదే కంటెంట్‌తో గతంలోనూ చాలా సినిమాలు వచ్చాయి. ఇప్పుడొస్తున్న అల్లు అర్జున్ 'నా పేరు సూర్య'కు కూడా దర్శకుడు వక్కంతం వంశీ హైఓల్టేజీ ట్రీట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కొత్త యాంగిల్..: ఇప్పటివరకు చాలామంది దర్శకులు అల్లు అర్జున్‌ను కామెడీ యాంగిల్ లోనే ఎక్కువగా చూపించారు. కామెడీ, యాక్షన్ మిక్స్ చేసి చూపించినప్పటికీ.. అల్లు అర్జున్ అంటే కామెడీ ఎక్స్‌పెక్ట్ చేయడం కామన్ అయిపోయింది. కానీ ఈ సినిమాతో మొత్తం సీన్ మారిపోయే అవకాశం ఉంది. అల్లు అర్జున్‌లో ఇలాంటి యాంగిల్ కూడా ఒకటుందా? అనుకునేలా దర్శకుడు వక్కంతం వంశీ హీరో పాత్రను తీర్చిదిద్దాడు. టేకింగ్ సూపర్బ్..: దర్శకుడు వక్కంతం వంశీకి ఇది తొలి సినిమాయే అయినప్పటికీ.. చాలా అనుభవం ఉన్న దర్శకుడిలా సినిమాను తెరకెక్కిస్తున్నాడనే చెప్పాలి. ఫస్ట్ ఇంపాక్ట్‌లో అతని టేకింగ్ అద్భుతంగా కనిపించింది. అల్లు అర్జున్ నుంచి ఇంతవరకు ఎవరూ రాబట్టని ఔట్ పుట్ ను ఆయన రాబట్టారనే చెప్పాలి. అల్లుకు 'బిగ్ బ్రేక్' పక్కా?: 'నా పేరు సూర్య' అల్లు అర్జున్ కెరీర్‌లో ఓ మైలురాయిలా నిలిచిపోతుందనే టాక్ వినిపిస్తోంది. ఫస్ట్ ఇంపాక్ట్ తోనే ఇంతలా ఇంపాక్ట్ చేయడం వక్కంతం వంశీ గొప్పతనమే అని చెప్పాలి. ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్‌కు కథ వినిపించాలనుకునే దర్శకులు కూడా.. పాత మూస ధోరణిలో కాకుండా డిఫరెంట్ కథలతో ఆయన వద్దకు 'క్యూ' కట్టేస్తారేమో!..

# ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక జన్మభూమి

## మంత్రి గంటా శ్రీనివాసరావు


జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

భీమిలిః ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక జన్మభూమి - మా వూరు కార్యక్రమం అని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నుండి 10 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సమస్య లేని సంక్షేమ సమాజాన్ని నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. మంగళవారం భీమిలి మండలం కాపులుప్పాడ గ్రామంలో జరిగిన జన్మభూమి - మా ఊరు గ్రామ సభలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన నేపథ్యంలో సుమారు 17 వేల కోట్ల లోటు బడ్జెట్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా తమ ప్రభుత్వం పలు వినూత్న పథకాలను, కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల వల్ల ప్రతీ ఒక్క నిరుపేద ఏడాదికి లక్ష రూపాయలు తక్కువ కాకుండా లబ్ధిపొందుతున్నాడన్నారు. తమ ప్రభుత్వం అమలు చేసే పథకాల వల్ల లబ్ధిపొందని నిరుపేద ఏ ఒక్కరూ ఉండరాదన్నారు. సంతృప్తికర స్థాయిలో అర్హులు అందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, గృహాలు పెద్ద ఎత్తున మంజూరు చేయడం జరుగుతున్నదన్నారు. పొరపాటుగా ఇంకా ఎవరైనా అర్హులకు అందకుంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి తెల్ల రేషన్ కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను, చంద్రన్న బీమా ఉపకార వేతనాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రజల నుండి వినతులను స్వీకరించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రశన కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు అన్నప్రశన చేశారు. విద్య, వైద్య శిబిరాలను సందర్శించారు. తొలుత జన్మభూమి - మా ఊరు గ్రామ సభ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని మండల అభివృద్ధి అధికారి హరిప్రసాద్ చదివి వినిపించారు. గ్రామ సభకు హాజరైన వారందరితో జన్మభూమి - మా వూరు ప్రతిజ్ఞను చేయించారు. గతంలో నిర్వహించిన జన్మభూమి - మా వూరు కార్యక్రమంలో అందిన వినతుల ప్రగతిని సంబంధిత శాఖ అధివరులు చదివి వివరించారు. జన్మభూమి - మా వూరు కార్యక్రమం జిల్లా ప్రత్యేక అధికారి వై.వి. అనూరాధ, డిఆర్‌డిఏ పిడి సత్యసాయి శ్రీనివాస్, ఎంపిపి వై. కృష్ణవేణి, జడ్‌పిటిసి సరగడ అప్పారావు, సర్పంచ్ పైడిరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


మహిళలకు సెల్‌ఫోన్ల పంపిణీ

# ఐపీఎల్ కంటే పీఎస్ఎల్ మెరుగైన టోర్నీ

## ఐపీఎల్‌పై పాక్ మాజీ క్రికెటర్ అబ్దుల్ రజాక్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: పాకిస్థాన్ మాజీ క్రికెటర్ అబ్దుల్ రజాక్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్‌కు ఆడడం కంటే పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)కు ఆడడమే బెటరని వ్యాఖ్యానించాడు. ఐపీఎల్ 11వ సీజన్‌లోకి అడుగుపెట్టిన వేళ రజాక్ ఈ వ్యాఖ్యలు చేశాడు. తన వరకు ఐపీఎల్ కంటే పీఎస్ఎల్ మెరుగైన టోర్నీ అని పేర్కొన్న రజాక్ అంతర్జాతీయ క్రికెటర్లతో ఆడాలనుకున్న క్రికెటర్లకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నాడు.

తనకు కూడా పీఎస్ఎల్‌లో ఆడాలని ఉందని, ఫిట్‌నెస్‌ను మరింత మెరుగుపరుచుని వచ్చే సీజన్‌లో ఆడేందుకు ప్రయత్నిస్తానని పేర్కొన్నాడు. పీఎస్ఎల్ రెండు సీజన్లను ముగించుకుని మూడో సీజన్‌కి రెడీ అవుతోంది. ఫిబ్రవరి 22 నుంచి మార్చి 25 వరకు పీఎస్ఎల్-3 దుబాయ్‌లో జరగనుంది. ఫైనల్ మాత్రం కరాచీలో నిర్వహిస్తారు. ఏప్రిల్ 4 నుంచి మే 31 వరకు ఐపీఎల్-11 ప్రారంభం కానుంది.

# వీసీ నాగేశ్వర రావుకు శుభాకాంక్షల వెల్లువ

## ఏయూ వీసీని కలిసిన వివిధ కళాశాలల ప్రతినిధులు

ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావును పలువురు అభినందించారు.

దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య వి.కేశవరావు, రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి రఘులు ఉదయం వర్సిటీ వీసీ నాగేశ్వర రావును ఆయన కార్యాలయంలో కలసి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు.

పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. పలువురు వర్సిటీ ఉద్యోగులు, అనుబంధ కళాశాలల ప్రతినిధులు, పరిశోధకులు వీసీ నాగేశ్వర రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# తడి-పొడి చెత్తను విభజించి కార్మికులకు అందజేయండి

విశాఖపట్నం: ప్రజలు వారి ఇంటి వద్దనే చెత్తను తడి-పొడి చెత్తగా విభజించి పారిశుధ్య కార్మికులకు అందజేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా మంగళవారం ఆయన 24, 25 వార్డులలో పర్యటించి పలు సూచనలు చేశారు. పాత పోస్టాఫీసు, థాంప్సన్ వీధి, సోల్జర్‌పేట చిన్నంవీధులలో పర్యటించారు. ప్రజలు కాలువలలో చెత్తా చెదారాలను వేయరాదని పేర్కొన్నారు. సిల్ట్ తొలగించక పోవడం వలన మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వెలువడుతోందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా రహదారులను సక్రమంగా శుభ్రపరచాలని, ఓపెన్ పాయింట్స్ లేకుండా చూడాలని ఆదేశించారు. అవసరమైనచోట రోడ్లకు మరమ్మత్తులు నిర్వహించాలని పేర్కొన్నారు. వైన్‌షాపు వద్ద అపారిశుధ్యం ఉండడంతో జరిమానా విధించాలని ఆదేశించారు. పారిశుధ్యం నిర్వహణ సక్రమంగా లేనందున అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్యంలో మార్పు లేకుంటే కఠినచర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. పర్యటనలో మూడవ జోనల్ కమిషనర్ వి చక్రధరరావు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, ఇ.ఇ గణేష్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నవీన్, ఆదిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ భావాలతో యువత సాగాలి

ఆంధ్రవిశ్వవిద్యాలయంః యువతరం జాతీయతా భావనలతో సాగాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం సాయంత్రం ఏయూ టిఎల్‌ఎన్ సభామందిరంలో నిర్వహించిన విశ్వవిద్యాలయ స్థాయి జాతీయ సేవా పథకం విద్యార్థుల యువజనోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ దేశవికాసం ప్రధాన లక్ష్యంగా యువత పనిచేయాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ నాయకత్వం, సేవా రంగాలలో యువత ముందుండాలని సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమైక్యతకు చిహ్నంగా ఎన్‌ఎస్‌ఎస్ నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త ఆచార్య ఆర్.డి సంపత్ కుమార్, జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి, విజయనగరం జిల్లా పిఓ సూర్యనారాయణ, ప్రోగ్రాం అధికారులు, విశాఖ, విజయనగరం జిల్లాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

# ఇథియోపియా 'వర్సిటీకి గీతం మేధో సహకారం



సాగర్‌నగర్ః ఇథియోపియాలోని ప్రభుత్వ రంగంలో నూతనంగా ఏర్పాటయిన వకేమో విశ్వవిద్యాలయం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మేధో సహకారాన్ని కోరుతూ మంగళవారం అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేసింది. గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు సమక్షంలో వకేమో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు (అకడమిక్ వ్యవహారాలు) డాక్టర్ అడెన్ హైల్ గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ దేశంలో అత్యుత్తమ శ్రేణి విశ్వవిద్యాలయంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గుర్తింపు సాధించిందని ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, సైన్స్, లా కోర్సులతో పాటు అంతర్జాతీయ వాణిజ్యం, మేనేజ్‌మెంట్ అంశాలపై 140 కి పైగా కోర్సులు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో గీతం ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, గీతం అంతర్జాతీయ వ్యవహారాల విభాగం డైరక్టర్ కె.పి.కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# విరాట్ విశాఖ వస్తోంది!



విశాఖపట్నం: మహా నగర పరిధిలోని రుషికొండ.. భీమిలి.. మంగమూరిపేట, మూలకుద్దు.. తదితర సాగర తీర ప్రాంతాలు విరాట్‌ను కొలువుదీర్చేందుకు అనువైన ప్రాంతాలుగా పర్యాటకశాఖ ప్రాథమిక అంచనాకు వచ్చింది. ఇక్కడి భౌగోళిక, వాతావరణ పరిస్థితులపై ప్రత్యేక అంచనాకు వచ్చేందుకు సర్వే కూడా చేసింది. ఢిల్లీలోని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులతో పలుమార్లు సమావేశమైన రాష్ట్ర అధికారులు విశాఖ పర్యాటకానికి ఉన్న ప్రాధాన్యాన్ని దృశ్యరూపికలో వివరించారు.

*కురుసుర జలాంతర్గామి... టీయూ 142 యుద్ధ విమానం.. పర్యాటకంగా విశాఖ నగర కీర్తిని రెపరెపలాడిస్తున్నాయి... ఇక ఐఎన్ఎస్ విరాట్ యుద్ధనౌక కూడా విశాఖ ఒడికి చేరనుంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణలోకి దిగింది. 15 నెలల గడువును నిర్దేశించుకుంది. ఈ నౌకను జాతీయ స్థాయి మెరైన్ మ్యూజియంగా అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదనకు పర్యాటక వారసత్వ బోర్డు ఆమోద ముద్ర వేసింది.*

### రూ. 300 కోట్లతో సాధ్యమేనా..?

ఈ ప్రాజెక్టు పట్టాలెక్కేందుకు రూ. వెయ్యి కోట్ల భారీ వ్యయం అవుతుందని తొలుత అంచనాలు వేశారు. ఇప్పుడు దాదాపు రూ. 300 కోట్లు ఖర్చవొచ్చని ప్రభుత్వం చెబుతోంది. దీనిపై అధికార వర్గాల నుంచి భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నిధులు నౌకను లంగరు వేయడానికే సరిపోతాయని చెబుతున్నారు. దీని నిర్వహణకు రూ. కోట్లలో వెచ్చించాలంటున్నారు. ఈ భారీ నౌకను నిలపాలంటే 18 ఎకరాల స్థలం అవసరం. దీన్ని అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనశాలగా మార్చేందుకు పార్కింగ్ ప్రాంతం, విన్యాసాల వేదికలు.. ఇతర హంగులతో పర్యాటకులను ఆకట్టుకునే రీతిలో మార్చాలంటే దాదాపు 500 ఎకరాల స్థలం అవసరం. ఇందుకోసం భారీగా నిధులు వెచ్చించి భూ సేకరణ చేయాల్సి ఉంది. ఈ మొత్తాన్ని ఎక్కడెక్కడ నుంచి సమకూర్చాలన్నదానిపై ఇప్పటికే స్పష్టతకు వచ్చిన ప్రభుత్వం కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖతోపాటు నౌకాయాన, ఆర్థిక మంత్రిత్వ శాఖలతో సంప్రదింపులు జరుపుతోంది. తొలుత ఈ ప్రాజెక్టు బాధ్యతను వుడా చేపడుతుందని భావించినా.. ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో సాధ్యం కాదని అధికారులు తేల్చేశారు. దీంతో రాష్ట్ర పర్యాటకశాఖ కేంద్ర ప్రభుత్వ సహకారంతో దీన్ని పట్టాలెక్కించాలనే ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

### విశాఖే సరైన వేదిక..:

ఐఎన్ఎస్ విరాట్‌ను యుద్ధవిమాన ప్రదర్శనశాలగా ఏర్పాటు చేసేందుకు గోవా, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలు పోటీ పడినా.. విశాఖలో ఏర్పాటు చేస్తే పర్యాటకరంగానికి మంచిదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భావిస్తున్నారు. దీన్ని పర్యాటక హంగులతో మెగా టూరిజం ప్రాజెక్టుగా రూపొందించాలన్న పట్టుదలతో ఉన్నారు. పర్యాటకాభివృద్ధికి అపార అవకాశాలున్న విశాఖలో విరాట్ ప్రాజెక్టు కోసం ఎంత వెచ్చించినా ఫర్వాలేదనే భావన అధికారుల్లో వ్యక్తమవుతోంది. విరాట్ నౌకలోని గదులను నక్షత్ర హోటల్‌గా మార్చడంతోపాటు వాణిజ్య పరంగానూ వినియోగించుకుంటే దేశ, విదేశాల నుంచి వచ్చే పర్యాటకులు ప్రత్యేక అనుభూతి పొందుతారని.. ఆదాయ వనరులూ పెరుగుతాయని భావిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ కార్యక్రమాలకు విశాఖ వేదికవుతున్న నేపథ్యంలో ఈ ప్రాంగణం ప్రత్యేక ఆకర్షణగా ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు. యుద్ధ విమాన వాహన నౌక పైనుంచి హెలి పర్యాటకం నడిపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల విశాఖ పర్యటనలో వెల్లడించారు. ఈ నౌకలో వినోద కార్యక్రమాలు.. ప్రాంగణంలో జల క్రీడలు, సాహస విన్యాసాలకు ఏర్పాట్లు చేసి అన్నివర్గాల పర్యాటకులను ఆకట్టుకోవాలని అధికారులు భావిస్తున్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com